21-4-1995 12 పేజీలు 2.00 Phone: 27354 Regd. No. HNL 18

జమీన్ రైతు

పార్టీ చీలికకూ హరికృష్ణ సిద్ధం?

తెలుగుదేశం పార్టీని సంక్షుభితం చేస్తున్న టెక్కలి సీటు వివాదం అంతా అపరిష్కృతంగానే వుంది. ఎటు తేల్చాలో, ఏ నిర్ణయం తీసు కోవాలో అర్థం కాక, పిచ్చిపట్టిన వాడి వలె జుట్టు



పీక్కొంటున్నారు ఎన్టీ రామారావు గారు. తన పన్నెండేళ్ల రాజకీయ జీవితంలో, డెబ్బయ్ మూడేళ్ల జీవితాను భవంలో ఇటువంటి చిక్కు ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన సందర్భం ఎన్టీ రామారావుకు ఎప్పుడూ ఎదురై వుండక పోవడం నిజం.

హరికృష్ణ తన పట్టు వీడడం లేదు. టెక్కలి సీటు తనకు ఇచ్చి తీరాలంటున్నారు; బహిరంగంగా పత్రికల కెక్కుతున్నారు. సవాల్ చేస్తున్నారు; రాష్ట్ర మంతా ఉద్యమాలు, ఊరేగింపులు నిర్వహించ తలస్తున్నారు; ఎమ్మెల్యేలు, మంత్రులను ఆకర్షిస్తున్నారు; తన "ఆహ్వానం" హోటల్‌లో అగం సృష్టిస్తున్నారు.

లక్ష్మీపార్వతి మరొక ప్రక్క బుడి బుడి రాగాలతో, సన్నాయి నొక్కులతో, కన్నీళ్ల తడితో ఎన్టీఆర్‌ను కదిలించి వేస్తున్నది. "నేను టికెట్ అడిగానా, పోటీ చేస్తా నన్నానా, పదవులు కోరానా, మీ పాద సేవే నా జీవిత పరమార్థమని, పతి పూజే తనకు చాలునని భావించి బ్రతుకుతున్న దాన్ని; తుక్కు ఎమ్మెల్యే పదవి నాకెంత; ఇంట్లో వలె అసెంబ్లీలోనూ మీ ప్రక్క నుంచే మరింత గాఢంగా ప్రేమించుకోవచ్చు, మరింత దగ్గరగా సేవ చేసుకోవచ్చు, మరి కొంత దూరం మీ వెంట గడిపి తరించ వచ్చుని ఆశపడ్డానే తప్ప, అధికార దాహం నాకెక్కడిది, నన్ను అపార్థం చేసుకొని



నా మీద యుద్ధం చేస్తున్న వారి నుంచి నన్ను కాపాడవా స్వామీ" అని ఆమె ఎన్టీఆర్‌ను వేడుకొంటున్నది. వినేవారికి అయ్యో పాపం అనిపించే రీతిలో మాట్లాడు తున్నారామె.

హరికృష్ణకు పిల్ల మూక జై కొడుతుంటే, లక్ష్మీపార్వతికి మహిళా సంఘాలు మద్దతు పలుకు తున్నాయి. ఆయన ఊరేగింపు తీస్తే, తాము ప్రదర్శన నిర్వహిస్తా మంటున్నారు వారు. ఎమ్మెల్యేలు, మంత్రులు రెండు గ్రూపులుగా విడిపోయారు. ఎక్కడ నలుగురు చేరినా ఇదే చర్చ. ఇదే వచ్చు దినపత్రికలకు హాట్ సబ్జెక్ట్ ఇదే. స్పెషల్ కార్టూన్లు, జనాభిప్రాయ సర్వేలు, ప్రత్యేకా [illegible] ప్రచురిస్తున్నాయవి. ఇంటలిజెన్స్ వంటి సంస్థలు పోటీలు పడి నివేదికలు సమర్పిస్తున్నాయి.

ఏమి చేయాలో పాలు పోవడం లేదు ఎన్టీఆర్‌కు! ఎవరెన్ని మాట్లాడినా ఆయన మొగ్గ పార్వతి పక్షమే వుందన్నది నిజం. రామారావు గారి నైజం తెలిసిన వారెవరైనా లక్ష్మీపార్వతి ఆయన అనుమతి లేకుండా, ఆయన ప్రోత్సాహం లేకుండా ఇంత స్వేచ్ఛగా రాజకీయాలలో జోక్యం చేసుకొంటు న్నారని నమ్మలేరు. వెనుక నుంచి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చి వుంటేనే ఆమె అంత బహిరంగంగా రాగల్గి వుంటారు. ఆమె పై ఆయనకున్న అభిమానం, ప్రేమ, ఆకర్షణ, మోజు అలా వంటివి.

అయితే తన కుమారులు, కుమార్తెల పట్ల సైతం ఎన్టీఆర్ అంతే అతి పిచ్చి అభిమానం వుంది. వాటిని ఆయన కాదనలేరు; నిరాశ పరచలేరు.

కరవ 7 పేజీలో



ఎప్పటికైనా బంగారే మేలు!

షేర్ మార్కెట్ అస్థిరస్థితులు చూస్తుంటే ఎప్పటికైనా బంగారు పై పెట్టుబడి పెట్టడమే మేలు అనిపిస్తున్నది! ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఎన్ని మార్పులు వచ్చినప్పటికీ, ఎన్నెన్ని రూపాలు సంతరించుకుంటున్నప్పటికీ బంగారు కంటే నమ్మకమైన పెట్టుబడి మరొకటి కన్పించటం లేదు. అయితే బంగారు పై అధిక లాభార్జన వీలు కాదు. ద్రవ్యోల్బణ ప్రభావాలను అది తట్టుకోలేదు. ఏడాదికి ఐదు నుంచి 7 శాతం కంటే విలువ పెరగదు. కాని ఆదాయం తక్కువైనా క్షేమకరమైన పెట్టుబడి అది. చాలా త్వరితగతిన లిక్విడిటి వుంటుంది. ఎప్పుడు డబ్బు అవసరమైతే అప్పుడు అమ్మేయవచ్చు. బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి ఇండెక్స్ పెరిగినప్పుడల్లా బంగారు అమ్మకాలు పెరుగుతుంటాయి. ప్రపంచ మార్కెట్‌లో బంగారు ధర ఇంగ్లండు, అమెరికా, జర్మనీల పై ఆధార పడి వుంటుంది. ఆ దేశాలలో రాజకీయ స్థిరత్వం, బ్యాంకుల వడ్డీ రేట్ల ననుసరించి ఈ ధర ప్రభావిత మౌతుంది.

ప్రపంచంలో అత్యధికంగా బంగారు వినియోగించే దేశంగా మనకు గుర్తింపు వుంది. పెళ్లిళ్లకే ఏడాదికి 100 టన్నుల బంగారు వినియోగమౌతుంటుంది. ఇందులో 80 టన్నుల వరకు పాత బంగారు మారుతుంది; 20 టన్నులు కొత్తగా కొంటుంటారు. పంటలు బాగా పండిన సంవత్సరం బంగారు కొనుగోలు పెరుగుతుంటుంది. భారత దేశంలోనికి ప్రతి ఏటా 250 టన్నుల బంగారు దిగుమతి అవుతుంటుందని అంచనా. ఇందులో 100 టన్నుల వరకు దుబాయి నుంచి స్మగ్లింగ్ ద్వారా చేరుతుంటుంది. ఈ ఏడాది బంగారు అవసరం 300 టన్నుల వరకు వుంటుందని అంచనా.

కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ ఉత్పత్తి అయ్యే బంగారు కేవలం రెండున్నర నుంచి 3 టన్నుల మాత్రమే. ఇటీవల కాలంలో ఎన్నారైలు పెద్ద మొత్తంలో బంగారు ఇండియాకు తెస్తున్నారు. ఆరు నెలలకు ఒకసారి 5 కిలోల లెక్కన

లాభాలు తక్కువైనా పెట్టుబడి క్షేమం!

బంగారు తెచ్చుకునేందుకు వారికి ప్రభుత్వం అనుమతిచ్చింది. కిలోకు 22 వేలు పన్ను చెల్లిస్తే చాలు. 1992లో భారత ప్రభుత్వం గోల్డ్ బాండ్స్ విడుదల చేసినప్పుడు 41 టన్నుల బంగారును ట్రెజరీలో డిపాజిట్ చేశారు భారత పౌరులు. ఈ బాండ్లు త్వరలో బొంబాయి స్టాక్ ఎక్స్చేంజిలో ట్రేడ్ కాబోతున్నాయి.

బంగారు, వజ్రాల వ్యాపారం భారత దేశానికి అత్యధికంగా విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి పెట్టే పరిశ్రమ. గత సంవత్సరం దేశం నుంచి 14 వేల కోట్ల రూపాయల విలువైన ఎగుమతులు జరిగాయి. ప్రపంచం మొత్తం మీద 40 బిలియన్ డాలర్లు, అంటే లక్షా 25 వేల కోట్ల రూపాయల వరకు స్వర్ణ వ్యాపారం జరుగుతుంటుంది. చైనా, ఇటలీ దేశాలు ఈ వ్యాపారంలో చాలా ముందంజ వేస్తున్నాయి. ఇటీవలి కాలంలో ప్రపంచ ప్రఖ్యాతి గడించిన డమోహాల్, కార్టియర్ వంటి కంపెనీలు తమ బంగారు ఆభరణాల అవసరాలకు భారతదేశం పట్ల ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి.

దేశంలో బంగారు, వజ్రాల ఆభరణాలకు సూరత్ ప్రసిద్ధి. కటింగ్, పాలిషింగ్ చేసిన డైమండ్లను అక్కడ తయారు చేస్తారు. అమెరికా, ఫ్రాన్స్ దేశాలు మన వజ్రాలను ఎక్కువగా కొంటుంటాయి.

వెండికి సంబంధించి కూడా, భారతదేశం ప్రపంచ మార్కెట్‌లో కీలక స్థానం ఆక్రమిస్తున్నది. ఈ ఏడాది 4 వేల టన్నుల వెండి దిగుమతి కానున్నది. చాలా పరిశ్రమలు తమ ఉత్పత్తులలో వెండిని వాడుతుంటాయి.

వెండి ధరలు త్వరలో పెరగనున్నాయి. గత సంవత్సరం టన్ను 6400 - 6650 మధ్య నడిచింది; ఈ ఏడాది అది 8 వేలకు పెరిగే అవకాశం వుంది. ఇప్పుడు రేటు రూ 7350 లు.

యుటిఐ అమ్మకాలు - మార్కెట్ పై ప్రభావం

షేర్ మార్కెట్‌లో యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా తన షేర్లను అమ్మకం మొదలు పెట్టింది. యుటిఐ మ్యూచ్యువల్ ఫండ్ వివిధ స్కీంలను నిర్వహిస్తున్నది. వీటిలో యూనిట్ 64 స్కీంలో పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడి పెట్టి వున్నాయి. ఇప్పుడు డబ్బు అవసరంతో వారు తమ యూనిట్లను

(తరువాయి 11 పేజీలో)

బ్రిడ్జిలోన్ల నిషేధంతో డబ్బు కరువు తప్పదు!

పబ్లిక్ ఇష్యూకు వచ్చే కంపెనీలకు బ్యాంకులు బ్రిడ్జిలోన్లు ఇవ్వకుండా నిషేధించి రిజర్వు బ్యాంకు సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకున్నది. ఒక కంపెనీ తన ప్రాజెక్ట్ అమలు కోసం చేసే నిధుల ప్రయత్నం ఫలించే, డబ్బు చేతికి అందే లోపల తాత్కాలిక ప్రాతిపదిక పైన అప్పు మంజూరు చేసి, తలపెట్టిన నిధులు చేతికి అందగానే చెల్లువేసుకొనే పద్ధతిని బ్రిడ్జిలోన్లు అంటారు. ప్రాజెక్ట్ నిర్మాణం, ఇతర పనులు ఆలస్యం కాకుండా, వెళ్ళిపోకుండా కొనసాగించేందుకు బ్యాంకులు ఈ లోన్లు ఇస్తుంటాయి. పబ్లిక్ లేదా రైట్స్ ఇష్యూలకు వెళ్లే కంపెనీలు సెబి నుంచి షేర్ల జారీకి అనుమతి రాగానే బ్యాంకులను ఆశ్రయించి ఈ లోన్లు పొందుతుంటాయి. సాధారణ పరిస్థితులలో కంపెనీల సక్రమ నిర్వహణకు, ఫ్యాక్టరీల నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు ఈ రకమైన అప్పులు వుపకరిస్తాయి.

అయితే దురదృష్టవశాత్తు కొన్ని కంపెనీల ప్రమోటర్లు ఈ అప్పుల పద్ధతిని తమ ప్రాజెక్టుల అమలుకు కాకుండా, తమ స్వంత ప్రయోజనాలకు వాడుకొంటున్నారు. చాలా మంది ప్రమోటర్లు బ్రిడ్జిలోన్లు తీసుకొని, ఆ డబ్బుతో ఇష్యూకు ముందుగా తమ కంపెనీల షేర్లు తామే కొనుగోలు చేసి, ధరలు పెంచటం ద్వారా షేర్ల ప్రీమియం నిర్ణయించి లాభ పడుతున్నారు. కొంత మంది ఇతరత్రా పనులకు ఆ నిధులను మళ్లిస్తున్నారు. ఎం.ఎస్. షూస్ వివాదంలో అదే జరిగింది. వారికి బ్యాంకులలో వంద కోట్ల రూపాయల బ్రిడ్జిలోన్ ఇచ్చారు. ఆ నిధులతో ఇష్యూకు ముందుగా - [illegible] వందల రూపాయల ప్రాంతంలో వుండిన షేర్ ధరను రూ 520 లకు పెంచారు. షేర్ వాల్యూ రిగ్గింగ్ జరిపి అధిక ప్రీమియం నిర్ణయించారు. ఇటువంటి అవినీతికర కార్యక్రమాలను ని[illegible]చటానికి రిజర్వు బ్యాంకు బ్రిడ్జిలోన్లను నిషేధించింది. అది పబ్లిక్ ఇష్యూలకు దరఖాస్తు చేసే చిన్న చిన్న పెట్టుబడి దారులకు ప్రయోజనకరమైన నిర్ణయం.

దీనివల్ల నష్టాలూ వున్నాయి. నిజాయితీగా కంపెనీలు నిర్వహించే వారు ఈ నిషేధంతో చాలా ఇబ్బందులకు లోనౌతారు. వారి ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమౌతుంది. మార్కెట్‌లో డబ్బు కరువు ఏర్పడుతుంది. ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గుతుంది. బ్యాంకు లిచ్చే, తీసుకునే వడ్డీ రేట్లు పెరుగుతాయి. ఇప్పటికే వడ్డీ రేట్లను 1 శాతం హెచ్చించారు. నష్టంతో నడిచే పరిశ్రమలు, జెస్టేషన్ పీరియడ్ అధికంగా వుండే పరిశ్రమలకు ఈ వడ్డీ రేట్ల పెంపు నష్టదాయకం.

డాక్టర్ ఎ. దుర్గా ప్రసాద్

రాక్షస రాజ్యం

రాయలసీమలో రక్తపు టేర్ల ప్రవాహం రాను రాను శృతి మించి పోతున్నది. అక్కడి మనుషులలో మానవత్వం లోపించి రాక్షసత్వం ప్రకోపిస్తున్నదా అనిపిస్తున్నది. కూర వండు కోవడానికి కోడి తలను నరికి నంత సులభంగా, తోటి మానవుల గొంతుకలు తెగ నరుకుతున్నా రక్కడ. ఈ వారంలో జరిగిన మూడు నాలుగు సంఘటనలు అక్కడి పరిస్థితు లింత ప్రమాదకర ధోరణులను సంత రించు కొంటున్నవో వెల్లడి చేశాయి.

కర్నూలు జిల్లాలోని కొటకొండ అనే గ్రామంలో శెల కృష్ణమూర్తి వర్గీయురాలైన కర్రెక్క అనే మహిళ తన ప్రత్యర్థిని పరమ పాశవికంగా చంపి పారేసింది. తన ఇంటి ముందు కూర్చుని వుండిన అతడి పై బాంబులు వేసి; వాటిని తప్పించుకొని ఇంటిలోకి పరుగుత్తెకెళ్లి దాక్కుంటే, తలుపులు పగులగొట్టి, లోపల దూరి, వేట కొడవళ్లతో పాశవికంగా చంపి, ఆ శవాన్ని జుట్టు పట్టుకొని వీధిలోకి ఈడ్చుకొని వచ్చి, జనమందరూ చూస్తుండగా తుండ తుండాలుగా తెగ నరికిందట ఆమె. మనసులో ఎంతటి క్రోధం, కక్ష, కార్పణ్యం రగులుకొని వుంటే, గుండె బండ రాయిగా మారి వుంటే ఆమె ఇట్లా ప్రవర్తించి వుండాలి. పురాణాలలోని తాటకి, శూర్పణకి ఆమెలో ఆవహించి వుంటారేమో నన్పిస్తుంది ఆ ఘోర, భీకర దృశ్యాన్ని తల్చుకుంటే! ఆ రాక్షస క్రీడను వింటుంటేనే ఒళ్లు జలదరించి పోతున్నదంటే, దానికి పాల్పడిన ఆ మహిళ మానసిక పరిస్థితి ఎంత జుగుప్సా కరమైనదో అర్థం చేసుకోవచ్చు.

అదే కర్నూలు జిల్లాలో 18 వేది ఉదయం తెలుగు దేశం ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి అనుచరులు, మరొక కర్నూరు ముఠా నాయకుడు విష్ణువర్ధన్ - రెడ్డి అనుచరులు ఆరుగురిని కిరాతకంగా బాంబులు వేసి చంపారు. వారి స్వగ్రామం దేమూట పొలిమేరలలో, శివాలయం ఎదురుగా జరిగింది ఘోరం. ముందుగా బాంబులు వేసి, గాయాలతో క్రింద పడిపోయిన వారిని వేట కొడవళ్లతో నరికి చంపారట.

కడప జిల్లా పులివెందుల సమీపంలోని తాతిరెడ్డి పల్లెలో మరింత ఘోరమైన సంఘటన జరిగింది. ఎద్దుల బండిలో పొలం పనులకు వెళ్తున్న ఒక రైతును నిలిపి; కాళ్లు చేతులు తెగనరికి, ఆ బండిలోనే వేసి, సజీవంగా తగుల బెట్టారు. అయినా కోపం చల్లారక పూరు పూరంతటినీ తగుల బెట్టి విధ్వంసం సృష్టించారు. ఈ విచ్చల విడి హింసా కాండలో ఒక పన్నెండేళ్ల పసివాడిని సైతం కొడవళ్లతో నరికారంటే, వారిలో ఎంతటి దానవత్వం పేర్కొని పోయి వుందో అర్థం చేసుకోవచ్చు.

రాయల సీమలో ముఠా కక్షల విష సంస్కృతి కొన్ని తరాల నుంచి వున్నదే. అందులో వింతలేదు. విచిత్రములేదు. కాని కేవలం కొన్ని కుటుంబాల మధ్య అనాది నుంచి వస్తున్న కక్షలు, కార్పణ్యాలకు పరిమితమై వుండిన ఈ ఘోర రక్త హోమంలో రాజకీయ ఆజ్యం తరచు జారి పడుతుండడంతో హింసాగ్ని జ్వాలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. చంపడానికి, విధ్వంసం సృష్టించడానికి కొత్త కొత్త మార్గాలు కనిపెట్ట బడుతున్నాయి. నాటు తుపాకీల స్థానంలో మర తుపాకులు; వేల కేసి కొట్టే బాంబుల బదులు రిమోట్ కంట్రోలుతో పేల్చే పేలుడు పదార్థాలు చోటు చేసుకొంటున్నాయి. కుటుంబ కలహాల స్థానంలో రాజకీయపదవి పోరాటం ప్రాధాన్యత సంతరించు కొంటున్నది. గ్రామ నాయకులు తెరమరుగై స్మగ్లింగ్, దొంగ సారా వ్యాపారం వంటి అసాంఘిక కార్యకలాపాల ద్వారా అక్రమార్జన చేసేవారు ముందుకు వస్తున్నారు. పేదరికంతో, ఆకలితో అల్లాడేవారిని చేరదీసి, తిండిపెట్టి, దోపిడీకి దారి చూపించి, వారిని కిరాయి గూండాలుగా మార్చి తమ పబ్బం గడుపు కొంటున్నారు.

అసలే మొండి తనానికి, పరాక్రమంగా భావింపబడే హింసోన్మాదానికి అలవాటు పడిన రాయలసీమ జనం ఈ కొత్తతరం రాజకీయ కిరాతకుల స్వార్థానికి లోబడి రాక్షసులుగా మారిపోతున్నారు. కడప, కర్నూలు జిల్లాలలో కొద్ది ప్రాంతాలకు మాత్రం పరిమితమైన ముఠా కక్షలు ఆ రెండు జిల్లాలలో పూర్తిగా విస్తరించడంతో పాటు అనంతపురం, చిత్తూరు, ఒంగోలు, గుంటూరు వంటి జిల్లాలకు ప్రాకడానికి కారణమైంది. హత్యలు, ఆస్తి విధ్వంసాల ద్వారా తమకలవైనన్ని గ్రామాలపై పెత్తనం సాధించడం; తద్వారా ఓట్లను జవురుకొని రాజకీయ పదవులలో స్థిరపడం; ఆ అధికారం ప్రయోగించి మరింత జోరుగా స్మగ్లింగ్, దౌర్జన్యాలు జరిపి ఇంకొంచెం ఆస్తులు సమకూర్చుకోవడం సర్వ సాధారణమైపోయింది. ముఠాలు, వర్గాలు మాయమై మాఫియా గ్యాంగులు ప్రత్యక్ష మౌతున్నాయి. ఇటీవలి కాలంలో జరిగే హత్యలు, దౌర్జన్యాలలో అంత పాశవికత, క్రౌర్యం ప్రదర్శితం కావడానికి కారణమిదే! సారా విషయం. తెలుగు గంగ వంటి ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం ఈ మాఫియా గ్యాంగు లీడర్లకు లక్షలార్జించి పెడుతుండడంతో వారు మరి పేట్రేగి పోతున్నారు. ఇంకొక ప్రక్క వారినే ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా తయారుచేసి కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీలు రెండూ పరిస్థితిని దిగజారుస్తున్నాయి.

జమీన్ రైతు

తూతూ మంత్రాల వంటి చట్టాలు, అవినీతి మయమైన పోలీసు యంత్రాంగంతో ఈ సమస్య పరిష్కారం కాదు; ఈ రక్తపు టేర్లు ఆగిపోవు. దృఢమైన రాజకీయ నిర్ణయం తీసుకుని, ముఠా నాయకులందరినీ టాడా వంటి కఠిన చట్టాల క్రింద జైలులో త్రోసి, అక్రమ ఆయుధాలను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయడం; నేర చరిత్ర కలిగినవారిని, హత్యల వంటి క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలను పార్టీ లేదా ప్రభుత్వ పదవులకు అనర్హులుగా ప్రకటించడం ద్వారానే ఈ విష సంస్కృతికి చరమ గీతం పాడగలుగుతారు.

జమీన్ రైతు

20 - 4 - 1945

పేజీలు : 8 వెల: 0-1-6

ముఖ్యవార్తలు

చీరకట్టిన ధీరుడు

బీహారు ప్రభుత్వ సెక్రెటేరియట్ ఆఫీసులోని సహకార్యదర్శి చీర కట్టుకొని ఆఫీసుకు వెళ్ళారు. అదేమయ్యా అంటే 'మరి ధోవతులు దొరక్కపోయె; ఏంచేయమంటావ్' అన్నారు.

పల్లెటూళ్లు

పర్వేపల్లి

ఈ గ్రామానికి అనుమతి కాంక్షైన సంవత్సరమైనా అదింకా రావికారణమేమో? ఇక్కడి భాగ్యవంతులకు అక్కరలేదు కనుక, పేదవారికొరకు ఆస్పత్రికై ఇల్లు చిక్కలేదా, ఏమిటి సంగతి?

-గ్రామవాసి.

వింజమూరు

ఎప్పుడు వెళ్ళినా ఏదో ఒకపనిలో వుండెదే. మాకు మరి కార్డులు, కవర్లు దొరకేదెప్పుడో?

-ఒకడు.

సూళ్లూరుపేట

చెంగాళమ్మ తిరునాళ్ళ సందర్భంలో కలరా కనిపించగానే వెంటనే హెల్తువారు శ్రద్ధలూని మాన్పివేసినారు. బజారులో ఒకతావున కలరా తాకిందని తెలియగనే పంచాయితీ బోర్డు హెల్తువారు మేజిస్ట్రేటు గారు తగిన చర్యలు తీసుకుని త్వరగా కలరాను అరికట్టి వేసినారు.

50 ఏళ్లక్రితం ఈవారం

నెల్లూరు ముచ్చట్లు

టవునులో రేషనిచ్చే గోధుమలు పుచ్చి ఋద్దలై వున్నవి.

చర్చిల్‌తాతా! ఎంత పల్లెవాళ్లమైనా మేమూగూడా బిండుకాళ్ళ మానవులమేకదా?

* * *

పొట్టేళ్లు, మేకల ధరల కంట్రోలు

నెల్లూరు జిల్లాలో పొట్టేళ్ళు, మేకల ధరలను ఇండియా డిఫెన్సు చట్టం క్రింద జిల్లా కలెక్టర్ కంట్రోలు చేసినారు. కురిచేడు, దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు, కందుకూరు, చుండి.

వుదయగిరి, ఆత్మకూరు, సంగం, కలువాయి.

కొరవ 8 వ పేజీలో

అంబేద్కర్‌ను మాత్రం అర్చించి అమర వీరులను మర్చిపోయారు!

అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రాంల జయంతులను పురస్కరించుకొని ఎన్నో పథకాలు, పురస్కారాలు, ప్రచార కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతూంది. ఈ విధానం మంచిదే. కాని దేశ స్వాతంత్ర్యానికి తమ ప్రాణాలర్పించిన లాలాలజపతిరాయ్, భగత్‌సింగ్, వీర సావర్కర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, ప్రకాశం పంతులు వంటి అమరవీరుల జన్మదినాలు ప్రభుత్వానికి ఎందువల్లో పట్టవు. జాతి గౌరవాన్ని నిలిపిన వివేకానందుడు, బాబు రాజేంద్రప్రసాద్‌లు నివసించిన గృహాలు దుస్థితిలో వున్నాయి; కాని పండిట్ నెహ్రూగారి తీన్‌మూర్తి భవన్ బ్రహ్మాండంగా వుంది. ప్రభుత్వానికి ఈ వివక్షత తగదు.

నెల్లూరు. -గునుపాటి వేణుగోపాల్.

బ్యాంకు అన్యాయం!

ఇంతకు పూర్వం స్టేట్ బ్యాంకులో సేవింగ్స్ ఖాతాలో 20 రూపాయల నిల్వవుంటే సరిపోతుండేది. ఇపుడేమో నిల్వ 500 రూపాయలు వుండాలంటున్నారు. సామాన్య ప్రజలు ఎంతమంది 500 రూపాయలు కట్టి ఖాతా ప్రారంభించగలరు? అసలు రిజర్వు బ్యాంకు అధికారులకు ఇటువంటి ఆలోచన ఎందుకు కల్గిందో అర్థం కావడం లేదు. ఈ విధానాన్ని పునః సమీక్షించాలి.

నెల్లూరు. -ఎం. రాధాకృష్ణయ్య.

తిరుపతిలో తిరుక్షౌరం

తిరుమలలో తలనీలాలు

జనవాణి

సమర్పించుకొనే భక్తులకు ఎయిడ్స్ వ్యాధి రాకుండా బ్లేడ్లు సప్లై చేసి అందరికీ ఒకే కత్తితో కేశ ఖండన లేకుండాచేశారు దేవస్థానం పాలక వర్గం. అందుకు వారికి కృతజ్ఞతలు. ఇది బాగానే వుంది కాని అక్కడ ఇచ్చేది పాకెటకం బ్లేడు; దాని విలువ అర్ధరూపాయి వుంటుంది; కాని బ్లేడు ఇచ్చి రెండు రూపాయలు తీసుకుంటున్నారు. శ్రీవారి పవిత్ర సన్నిధిలో ఇంత మోసమా? ధర్మకర్తల మండలి ఈ మోసాన్ని అరికట్టలేదా?

నెల్లూరు. -ఎస్. మల్లికార్జునశర్మ.

టౌన్ బస్సులు తిరిగే వేళలు తెలియజేయండి

బాలాజీ నగర్ నుండి 3 టౌన్ బస్సులు వస్తున్నాయి. కాని వాటి టైమింగ్స్ తెలియడు. ఎప్పుడు

(కొరవ 11 పేజీలో)

నెల్లూరు మునిసిపాలిటీలో దోచిన సొమ్ము మద్రాసు సినిమాలలో పెడుతున్నారు!

టౌన్ ప్లానింగ్‌లో లక్షలు స్వాహా?

నెల్లూరు మునిసిపాలిటీ నుంచి అవినీతిని వేరు చేసి చూడడమంటే గొంగళి నుంచి వెంట్రుకలు విడదీసి చూడడమే. అక్కడ అవినీతి విచ్చలవిడి చిక్కుముడి వేసింది. ఒక్క నెల్లూరే ఏమి, ఏ మునిసిపాలిటీ చరిత్ర చూసినా గర్వకారణం తక్కువే వుంటుంది. కాని అవినీతికి ఒక్క హద్దు, ఒక పరిమితి, ఒక నియమం వుంటాయి, వుండాలి; పిచ్చివాడు కూడా ఒక పద్ధతిలో, పరిధిలో ప్రవర్తిస్తాడంటారు. కాని నెల్లూరు మునిసిపల్ అధికార్లు ఆ ఎల్లలు చెరిపేశారు; ఆ పరిధులు దాటేశారు; ఆ పద్ధతులుమార్చేశారు. విచ్చలవిడి, విశృంఖలత్వం, బరితెగింపు ధోరణులకు ప్రతీకగా మారి పోయి వున్నారు. ఈ పోకడకు తలమానిక టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంట్.

ఒక ప్లాన్ ప్రకారం టౌన్ డెవలప్ కావడాన్ని నియంత్రించ వలసిన ఈ విభాగం అటు టౌన్‌ను, అటు ప్లాన్‌ను కూడా కలిపి, విడివిడిగా, టోకున, రిటైల్‌గా విక్రయించేసి జేబులు నింపుకొనే దుర్మార్గానికి దిగిపోయింది. అవినీతికి పాల్పడడం వేరు, అవినీతే బ్రతుకు తెరువుగా బ్రతకడం వేరు. నెల్లూరు టౌన్ ప్లానింగ్ విభాగం ఈ

> ఒక్క కొత్త ఇంటికీ ప్లాన్ లేదు; నడిరోడ్లో ఇల్లు కట్టినా అడగరు; మునిసిపాలిటీ దివాలా తీస్తుంటే, అధికారులుకుబేరు లౌతున్నారు!

రెండో కోవలో బ్రతుకుతూంది. ఒక్క ఇంటికీ ప్లాన్ అడగడం లేదు. ఎవరైనా అమాయకులు ఇల్లు కట్టబోయే ముందు ప్లాన్ వేసుకొని మునిసిపల్ ఆఫీసుకు వెళ్తే పిచ్చివాళ్ళను చూసినట్లు చూస్తున్నారు ప్లాన్ ప్రక్కన పారేసి, రేట్ల జాబితా చేతికందిస్తున్నారు. ప్లాన్ లేకుండా ఇల్లు కట్టుకొంటుంటే కళ్లు మూసుకొని చూస్తూ వూరు కోవడానికి ఒక రేటు; ఉత్తుత్తి ప్లానులు సమర్పించి, బ్యాంకు లోన్లు, గీన్లు పొంది, తమ ఇష్టం వచ్చిన రీతిలో కట్టుకునేందుకు ఒక రేటు; వీధివీధులను ఆక్రమించి రోడ్లు సగం రోడ్లోకి చొచ్చుకొని వచ్చి కట్టు కోవడానికి ఒక రేటు; డ్రైనేజి వసతి వున్నా లేకున్నా, పార్కింగ్ ప్రదేశం వున్నా లేకున్నా; మంచి నీళ్ళు ఇవ్వగల్గినా, లేకున్నా ట్రంకు రోడ్డులో సైతం మల్టీస్టోరీ బిల్డింగ్ నిర్మించాలనే మోజు కల్గినా అభ్యంతరం లేదు - దానికి ఒక రేటు వుంటుంది.

ఇట్లా రేట్లు పెట్టి టౌనంతటినీ అమ్మేశారు. గత రెండు, మూడేళ్ల కాలంలో నిర్మితమైన ఏ ఇంటికీ సక్రమమైన ప్లాన్ లేకుండా పోవడమే కాదు - ట్రంకురోడ్డు, నేషనల్ హైవే ప్రక్కన కూడా కమర్షియల్ కాంప్లెక్స్‌లు, అపార్ట్‌మెంట్‌లు రూల్సుకు విరుద్ధంగా లేచి పోయాయి. ఇప్పుడు ట్రంకు రోడ్డులో నిర్మితమౌతున్న ఒక కాంప్లెక్స్‌కు కనీసం ప్లాన్ దరఖాస్తు కూడా లేదట. ఇప్పటికే నాలుగంతస్తులు కట్టేశారు. టౌన్ ప్లానింగ్ అధికారికి, ఉద్యోగులకు కలిసి రెండు లక్షల లంచం ఇచ్చారట వారు; ఆ డబ్బుతో వీరి కళ్లు మూతలు పడిపోయాయి; వారి ఇళ్లు లేచి పోయింది.

ప్లాన్ అప్రూవల్ లేకుండా ఇళ్లు కట్టడాన్ని అనుమతించడం వల్ల అధికారులు కుబేరు లౌతున్నారు; మునిసిపాలిటీ దివాలా తీస్తున్నది. దరఖాస్తు రుసుము, డెవలప్‌మెంట్ ఛార్జీ, లైసెన్సు ఫీజు ఇతరత్రా ఖర్చులన్నీ కలిసి సమానమైన ఇంటి ప్లాన్‌కు కనీసం పదివేల రూపాయల ఆదాయం వుంటుంది మునిసిపాలిటీకి. ఆ తర్వాత ఇంటి పన్ను రూపేణా క్రమబద్ధమైన ఆదాయం లభిస్తుంది. ఇప్పుడీ రెండూ గుండు సున్నే!

టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీ శంకర నారాయణ కాపురం మద్రాసు;

కొరవ 8 పేజీలో

సణుగుడు

★ ఆనం వంశకీర్తన ఆపండి!

పొగడ్త మహా ప్రమాదకరమైన సమ్మోహనాస్త్రం. దాని శక్తి దాని ప్రభావానికి గురయ్యే వారికి తప్ప మరెవ్వరికీ తెలియదు. ఆనస్తీషియా ఇచ్చే మత్తు మందు నుంచైనా అరగంటో, గంట తర్వాతో కోలుకో గల్గుతాము కాని, ప్రశంసల ద్వారా వివశమైన మనసు తెరిపిన పడడం చాలా చాలా కష్టం. తల వుంటే చర్మాన్ని గిరుకొంటే ఎంత హాయిగా వుంటుందో, అంత సగించి నట్లుంటుంది ఎవరైనా పొగడు తున్నప్పుడు.

పొగడ్తకు ఒక ఛందస్సు, యతి, ప్రాస, గణాది నియమాలేవీ వుండవు. పొగిడే వారి అవసరం, పొగిడించు కొనే వారి ఇచ్చే ఒక్కటే దానికి పరిధి. పొగడ్తలలో ఎంఫిల్‌లు, పిహెచ్‌డిలు చేసిన వారు చాలా మంది వుంటారు. ఏ విశ్వవిద్యాలయానికి ఆలోచన రాలేదు కాని, లేకుంటే మన సమాజంలో మన మధ్య వుండే వారిలో చాలా మంది కళా ప్రపూర్ణులు. కళావాచస్పతులై వుండేవారు. సమయోచితంగా, సందర్భానుసరించి అనువుగా, అద్భుతంగా, అవతలి వ్యక్తి మనసు వేడి తగిలిన వెన్న వలె కరిగి నీరై పోయేటట్లు ప్రశంసలు విన్పించ దగిన ఈ కళాకౌశలం గుర్తింపుకు నోచు కోకపోవడం బిరుదులు పొందలేక పోవడం నిజంగా దురదృష్టకరం.

మూడు రోజుల క్రితం వి.ఆర్ కాలేజిలో మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానంద రెడ్డికి జరిగిన సన్మాన సభ చూసినప్పు డప్పించింది - అర్జంటుగా విశ్వవిద్యాలయం మత్తు వదిలించి, స్తుతి రత్న, స్తోత్ర కర్త, ప్రశంసా కళావిశారద, పొగడ్తల బ్రహ్మ, కాకాసుర వంటి బిరుదులు ప్రకటించ చేయవలసిన

> డోలేంద్ర

అవసరం ఎంతైనా వుందని! అదేమో పొగడ్తలండి బాబూ!

ఒక అయ్యవారు తన స్తుతి పాఠంలో స్వామి వివేకానందుడ్ని, వెంకట గిరి రాజాను, వివేకానంద రెడ్డిని కలిపి ప్రస్తావించారు. ఇంకొకాయన ఒక పద్య కావ్యమే రచించి పఠించాడు; ఒక పంతులు ఆనం వంశ సహస్ర నామార్చన చేశారు; ఆనం వారికి కుటుంబ మిత్రుడు, అంతరంగిక సలహా దారుడ నడిగిన ఒక పెద్ద మనిషి కూడా తన ఉనికి మరచి, భజన చెక్కల వాయింపుడో తన ప్రావీణ్యత

కొరవ 7 పేజీలో

నెల్లూరు సంగతులు

ఉద్యోగుల్లో అవినీతి మాలిన్యపు కంపు భరించలేకున్నాము!

విద్య వ్యాపారంగా మారి పేద ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని మునిసిపల్ ఛైర్మన్ ఆనం వివేకానందరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. 15తేది మద్రాస్ బస్టాండ్ వద్ద వున్న మంతు చెంగన్న శెట్టి మునిసిపల్ హైస్కూల్ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మునిసిపల్ పాఠశాలల్లో నూతన విద్యావిధానం ప్రవేశ పెట్టాలని నా అభిలాష. కాని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, భవనాల కొరత, ఫర్నిచర్ కొరత వుంది. వీటన్నింటిని పెద్ద, పెద్ద, బడుగు వర్గాల ప్రజలకు చేరువగా విద్యను తెచ్చి సరసమైన కాలంలో అందిస్తానన్నారు.

ఈ సభలో వివేకా మునిసిపల్ వుద్యోగుల గురించి చేసిన వ్యాఖ్య

> మునిసిపల్ ఛేర్మన్ మనో వేదన!

కలకలం రేపింది. మునిసిపల్ కార్యాలయం వుద్యోగుల్లో స్వార్థం పెరిగిపోయిందని, వారి అవినీతి మాలిన్యపు కంపు భరించరానంత దుర్భరంగా వుందని వేదన వ్యక్తం చే శారు. ... అటువంటి అటుల పొగనివ్వ నన్నారాయన. టౌన్ ప్లానింగ్ అధ్వాన్నంగా వుంది. ఎవరికి వారే తమ స్వార్థంతో మునిసిపాలిటీ అనుమతి లేకుండా పట్టణంలో భవనాలు నిర్మించుకొన్నందున మునిసిపాలిటీ రాబడి తగ్గి పోయిందన్నారు. పట్టణ ప్రజలకు ఏ సమస్యలైనా వుంటే నేరుగా తన దగ్గరకు తీసుకువస్తే తానే స్వయంగా వాటిని పరిష్కరిస్తానన్నారు. డి.ఇ.ఓ. పి. ... కౌన్సిలర్

కొరవ 12 పేజీలో

నెల్లూరు [illegible] ఫ్యాక్టరీలో 4 [illegible] ఉద్యోగుల [illegible] [illegible] ... (caption partly illegible)

థాయిలాండ్ నుంచి కొంతైనా నేర్చుకోగలమా?

(గత సంచిక తరువాయి)

అమెరికాలోని [illegible] విశ్వవిద్యాలయం, హవాయికు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ [illegible] సంస్థ నిర్వహించిన పలు పరిశీలనలో అంధ్రదేశంలో రొయ్యల చావుకు [illegible] రకాల వైరస్‌లు కారణమని [illegible] మొదటిది [illegible] వైరస్ [illegible] ఎక్కువ [illegible] సాంద్రత [illegible] తీవ్రంగా [illegible] ఒక అభిప్రాయం. రొయ్య పొట్టు వంటి ఒక రకం చిన్న రొయ్య పిల్లలు ఈ వైరస్‌ను ఒక చోట నుంచి మరొక చోటకు వ్యాప్తి చేస్తాయని అభిప్రాయ పడుతున్నారు.

రెండవ రకం - చైనా వైరస్ లేదా [illegible] వైరస్, లేదా [illegible] వైరస్! చైనాలో గత రెండేళ్ల నుంచి ఇది తీవ్రంగా నష్ట పరుస్తున్నది కాబట్టి దీనికి చైనా వైరస్ అని పేరు పెట్టారు. దీనిసంబంధించిన పత్రికా సమాచారం ఎవరికీ తెలియదు పరిశోధనలు ప్రారంభ దశలోనే వున్నాయి. వ్యాధి సోకిన రెండు [illegible] లోపలే చెరువులోని రొయ్యలన్నింటినీ చంపి వేయగల శక్తి ఎక్కువ వుంది. 1992 - 93 లలో [illegible] [illegible] వైరస్‌లు [illegible] వున్నాయి. [illegible] [illegible] ఐదు గ్రాముల సైజు [illegible] రొయ్యలు ఈ వైరస్ [illegible] పెరుగుతాయి; ఆపైన సైజుకు చేరుకుంటే వైరస్ రొయ్యలను ఏమీ చేయలేక పోతున్నది. కాని, ఇతర ప్రదేశాలలో అన్ని సైజులలోనూ ఈ వ్యాధి తీవ్రత [illegible] వుంది. [illegible] '[illegible]' అనే రకం రొయ్యకు [illegible] వైరస్ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వైరస్ అని అంటే

> **క్రాఫ్ హాలిడే అవసరమా? అయితే ఎంత కాలం? జపాన్‌లో రెండేళ్లు నివారణ కాలేదు; ఇక్కడా అంతేనా?**

ప్రచారం [illegible] అంత త్వరగా [illegible].

ఈ వ్యాధులు ఏ రూపంలో భారతదేశంలోకి ప్రవేశించాయన్న దాని పై ఖచ్చితమైన అభిప్రాయానికి రాలేక పోతున్నారు. గత సంవత్సరం కొన్ని పెద్ద కంపెనీలు చేసిన రొయ్య పిల్లల స్మగ్లింగ్ ద్వారానే దేశంలోకి వైరస్ ప్రవేశించిందన్న అభిప్రాయం వుంది. అదే సరైన అభిప్రాయం అనుకోవచ్చు కూడా!

థాయిలాండ్ నుంచి దిగుమతయ్యే మేత ద్వారా వచ్చిందని ఒక అభిప్రాయం. దీనికి శాస్త్రీయ పరమైన ఆధారం లేదు. ఆ దేశంలో వైరస్ వుంది. దాని వల్ల రొయ్యలు చనిపోవడమూ వుంది. చనిపోయిన రొయ్యలను, వాటి తలలను [illegible] [illegible] [illegible] [illegible] సాధారణ [illegible] 90 [illegible] 20 నుంచి 40 [illegible] [illegible] వైరస్ క్రిములను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఆధారంగా [illegible] వైరస్ [illegible] వుండే అవకాశం వుంది [illegible] వైరస్ క్రిములు [illegible] చెరువుల్లోకి ప్రవేశించి వుంటాయన్నది ఒక అభిప్రాయం. [illegible] [illegible] [illegible] అందరూ దీన్ని విశ్వసించడం లేదు.

[illegible] అవకాశం థాయిలాండ్‌కు చెందిన కొన్ని మేత తయారీ కంపెనీలు ఒక పథకం ప్రకారం భారతదేశంలోకి వైరస్‌ను ప్రవేశ పెట్టాయన్నది. ప్రపంచ మార్కెట్‌లో చైనా పతనం తర్వాత థాయిలాండ్ రొయ్యల విక్రయంలో అగ్రస్థానంలో వుంది. భారత దేశం పరిశ్రమ వేగంతో పురోగమిస్తే ఆ స్థానం మన పరమౌతుంది. అది జరగకుండా చూస్తే థాయిలాండ్ రొయ్యలు బంగారుతో సమానంగా భావింప బడతాయి. ప్రపంచ మార్కెట్ ధరల్లో- భారతదేశంలో వైరస్ వ్యాధి సోకిందన్న వార్త విస్తృతంగా [illegible] [illegible] మార్పు వచ్చింది. కొన్ని సైజుల రొయ్యలు 24 నుంచి 40 డాలర్లకు పెరిగి పోయాయి. దీనివల్ల థాయిలాండ్ కొన్ని వేల కోట్ల ఆదాయం పొందుతున్నది. ఈ దురుద్దేశంతోనే వారి పని చేసి వుంటారన్నది [illegible] అనుమానం. దీనికి ఆధారం లేదు. [illegible] [illegible] కష్టం వ్యాపార పరంగా ఎదురయ్యే పోటీదారులను అణచి వేయడానికి థాయిలాండ్, కొరియా, తైవాన్ వంటి దేశాలు సంస్థలు [illegible] [illegible]

రెండవ 7 పేజీలో

కొబ్బరి బోండాల్లో బ్రాందీ- రాపూరులో కొత్త చిట్కా?

మద్యాన్ని నిషేధించటంతో మందు బాబులు రకరకాల ఉపాయాలు ఆలోచిస్తున్నారు. కొబ్బరి బోండాల్లో బ్రాందీని నింపి, బహిరంగంగా త్రాగే కొత్త విధానాన్ని రాపూరు మందు బాబులు కనుగొన్నారు. లేత కొబ్బరి బోండాల్లో పళ్ళులకు వాడే సిరింజ్‌లు ఉపయోగించి నీటిని తీసేస్తున్నారు. వాటితోనే మళ్లీ బ్రాందీ, విస్కీలు నింపి గూడూరు నుండి రాపూరుకు బస్సుల్లో తెస్తున్నారు. మందు బాబులు బహిరంగంగా ఖుషీ చేస్తూ కొబ్బరి బోండాలను త్రాగి నిషాలో మునిగి తేలుతున్నారు. పట్టపగలే రాపూరులో ఒక ముఠా తమ [illegible] కస్టమర్లకు వీటిని అందిస్తున్నది. బస్సుల్లో [illegible] ఎక్సైజ్ శాఖ [illegible] తనిఖీ నిర్వహిస్తున్నా కొబ్బరి బోండాల పై వారి దృష్టి పడక పోవడంతో యథేచ్ఛగా ఈ వ్యాపారం సాగిపోతుంది.

అరకొర వసతులతో కావలి హాస్టళ్లు!

కావలిలో వున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టళ్లలో సరియైన వసతులు లేక పోవడంతో విద్యార్థులు అల్లాడి పోతున్నారు. బాలుర 7 హాస్టళ్లలో 5 బాలుర హాస్టళ్లు, 2 బాలికల హాస్టళ్లు వున్నాయి. వీటిలో అద్దె భవనంలో నడుస్తున్న బాలికల హాస్టల్‌లో మాత్రం [illegible] [illegible] [illegible] వున్నాయి. [illegible] వసతి గృహాల్లో ఎండాకాలంలో నీళ్లు [illegible] [illegible] వుండగా, వానాకాలంలో నీళ్లన్నీ గదుల్లోనే ప్రవహిస్తుంటాయి. ఈ హాస్టళ్లలో పది సంవత్సరాల క్రితం కట్టిన [illegible] గదులు, మరుగు దొడ్లు ఎందుకూ వుపయోగ పడటం లేదు. దీనితో [illegible] బావుల దగ్గర [illegible] స్నానాలు చేసి, కాల కృత్యాలు తీర్చుకోను చాలా దూరం వెళ్ళ వలసి వస్తున్నది. హాస్టల్‌లో పెట్టే భోజనం సరిపోవటం లేదని విద్యార్థులు వాపోతుండగా ప్రభుత్వ నియమాలకు వార్డెన్లు వర్తిస్తున్నారు. నెలకు 9, 10 తరగతుల పిల్లలకు 160 రూపాయలు, మెస్ బిల్లు మాత్రమే ఇస్తున్నందున తామేమీ చేయలేమంటున్నారు. అన్ని సమస్యలు వున్నప్పటికీ డివిజన్‌లోని అన్ని హాస్టళ్లకన్నా కావలి హాస్టళ్లలోని విద్యార్థులే మంచి ఫలితాలు సాధిస్తున్నారు. పదవ తరగతి విద్యార్థులు 42 శాతం, ఏడవ తరగతి విద్యార్థులు 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. సమస్యలను చక్కదిద్దితే విద్యార్థులు మరికొన్ని విజయాలు సాధిస్తా రనడంలో సందేహం లేదు.

గూడూరులో వెల్‌బేబీ షో

గూడూరు లైన్స్ క్లబ్ అనుబంధ

జిల్లావార్తలు

[illegible] లియో క్లబ్ ఆధ్వర్యంలో 16 తేది జిల్లా స్థాయిలో చిన్న పిల్లల అందాల పోటీలు జరిగాయి. కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో జరిగిన పోటీలలో జిల్లా 150 మంది పిల్లలు పాల్గొన్నారు. చిన్నారులు తమ అంద చందాలతో బాటు తమ గాత్ర మాధుర్యం కూడా చూపి చిచ్చేసిన అహూతులను ఆనంద పరిచారు. ఆరు నెలల నుంచి రెండేళ్ల లోపు విభాగంలో ఎస్. మానస, లక్ష్మీ స్మృతి, సాయిసూర్య విజేతలయ్యారు. ఐదేళ్ల లోపు విభాగంలో దివ్య, [illegible] కృష్ణకాంత్, సంతోష్‌లు విజేతలయ్యారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవానికి క్లబ్ అధ్యక్షుడు ఎన్.ఎల్.ఎన్. [illegible] అధ్యక్షత వహించారు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మోహన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

రెండవ 8 పేజీలో

జమీన్‌రైతు

ప్రకటనల రేటు

కాలం సెంటిమీటరు	రూ. 18/-
లోపల 1/2 పేజీ	రూ. 1710/-
మొదటి 1/2 పేజీ	రూ. 3420/-
ఆఖరు 1/2 పేజీ	రూ. 2565/-
Top - Box	రూ. 360/-

చందా పెంచబడెను:

సంవత్సర చందా	రూ. 100/-
1/2 సం. చందా	రూ. 50/-

చందాదారులకు జ్ఞాపకం:

ఏప్రెల్ 1 తేది నుండి చెల్లించ వలసిన చందా ఇచ్చే చందా [illegible] ఉనుకొని దయచేసి వెంటనే M.O./ D.D. ద్వారా పంపి పత్రిక నిర్వహణకు సహాయపడ ప్రార్థన.

- మేనేజర్

నెల్లూరు నలుచెఱుగుల్లో

విశ్లేషకుడు

నెల్లూరు మునిసిపాలిటిలో 9 మంది ఛైర్మన్లు?

నగర పాలక చట్టం క్రింద నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ నిర్వహణా విధానం సమూలమైన మార్పుకు గురి కాబోతున్నది. ఈ చట్టం ప్రకారం ప్రతి ఐదు వార్డులకు ఒక కమిటీ, దానికి ఒక ఛైర్మన్‌ను నియమించ బోతున్నారు. ఈ ఛైర్మన్లు తమ తమ ప్రాంతాలలో ఆ ఐదు మంది కౌన్సిలర్లతో సమావేశాలు నిర్వహించి, పనులు పర్యవేక్షిస్తారట. ఇంచు మించు ఈ కమిటీలు మినీ మునిసిపాలిటీల వలె పనిచేస్తాయన్న మాట.

చాలా మంది కౌన్సిలర్లకు పదవి యోగం పట్టబోతున్నది. వివరాలు పై వారం.

ప్రసన్నకుమార రెడ్డి

చక్కెర మంత్రి శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న కుమార రెడ్డి 22 తేది నెల్లూరు వస్తున్నారు. 23 తేది తిరిగి వెళ్తారు. గత వారంలో నెల్లూరు పర్యటన పెట్టుకొని, ఆఖరు నిముషంలో రద్దు చేసుకోవడం వల్ల మద్యం స్మగ్లింగ్ విచారణ తప్పించు కోవడానికి ముఖం చాటేశారన్న ప్రచారం జరిగింది. దానికి ఏమి సమాధానం చెప్తారో చూడాలి.

నక్సల్ ముఖ్యులు ఇద్దరు చిక్కారు

నెల్లూరు ఎస్ పి శ్రీ బి. పూర్ణచంద్రరావు గారు చాకచక్యంతో వ్యవహరించి ఇద్దరు ముఖ్య నక్సలైట్లను అరెస్ట్ చేయించ గలిగారు. వారిని ఎక్కడ, ఎప్పుడు, ఎట్లా పట్టుకున్నది చెప్పడం లేదు కాని, దొరికిన వారు ఇద్దరూ చాలా కాలం నుంచి పోలీసు కళ్లు గప్పి తిరుగుతున్నారు. గుంటూరు జిల్లా పీపుల్స్ వార్ గ్రూప్ సెంట్రల్ ఆర్గనైజర్ యు. వెంకట కృష్ణారావు, కమిటీ మెంబరు దాసరి మాలకొండయ్యలు పోలీసులకు చిక్కారు. వీరు - ఎన్టీఆర్ అల్లుడు డాక్టర్ డి. వెంకటేశ్వర రావు తండ్రి దగ్గుపాటి చెంచు రామయ్య హత్య కేసులో ప్రధాన ముద్దాయిలు కావడం గమనార్హం. వీరి పై ఇతర కేసులు చాలా వున్నాయి. టౌన్ సిఐ శ్రీ సుబ్బారెడ్డి, 4 టౌన్ ఎస్ఐ మోహన రావు వీరిని అరెస్టు చేసినట్లు చెప్తున్నారు.

ఎస్పి గారి ప్రతిష్ఠ పెంచే అరెస్ట్ ఇది.

ఇంజనీర్ల సస్పెన్షన్

సెంట్రల్ డివిజన్ ఇర్రిగేషన్ విభాగంలో దాదాపు కోటి 20 లక్షల దొంగ బిల్లులు సృష్టించారన్న ఆరోపణ మీద ఐదుగురు ఇంజనీర్లను సస్పెండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎన్‌టిరామారావు గారు స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నారట. అందువల్ల రాజకీయ ఆశ్రయాలు వారిని కాపాడ లేక పోయాయి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మాల్యాద్రి నాయుడు, ఏ.ఇ.ఇ. గోవింద రెడ్డి, ఎఇ పి. మోహన రామయ్య, డిఇ వేణుగోపాలరావు, సోమశిల పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు డి. సూర్యనారాయణ మూర్తి సస్పెండయ్యారు.

తిప్పగుంట ఘాతుకం

ఎల్లకూరు మండలం తిప్పగుంట పాళెం హరిజన వాడకు చెందిన కె. పోలమ్మ అనే పదిహేనేళ్ల హరిజన యువతిని అదే గ్రామానికి చెందిన [illegible] శ్రీనివాసులు అనే వీరుడు అత్యాచారం చేసి, అమె ఆ విషయం బయటకు చెప్తుందనే భయంతో ఒంటి మీద కిరసనాయిలు చల్లి నిప్పంటించాడట. పాపమా యువతి రెండు రోజులు నరక యాతన అనుభవించి నెల్లూరు పెద్దాసుపత్రిలో కన్ను మూసింది.

పోలీసులు రాజకీయ ఒత్తిడితో ఆ దుర్మార్గుడ్ని కాపాడ డానికి యత్నిస్తున్నారన్న ఆరోపణ వినవస్తున్నది. ఎస్పి గారు స్వయంగా జోక్యం చేసుకొని ఆ రాక్షసుడికి జీవితంలో మర్చిపోలేని బుద్ధి చెప్పడం అవసరం.

పుండరీకాక్షంకు మాతృవియోగం

నిజకత, నిదానం, నెమ్మది కల్గిన సౌమ్యుడు, మృదుభాషి, టౌన్‌లో లీడింగ్ ఆడిటరు శ్రీ అకుల పుండరీకాక్షం గారి తల్లి కృష్ణవేణమ్మ (79) 10 తేది మరణించారు. ఆమెకు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు.

పుండరీకాక్షం గారికి మా సానుభూతి.

పిడబ్ల్యూడి ఆఫీసులో జూద గృహం?

నెల్లూరు పిడబ్ల్యూడి ఆఫీసులో, సాక్షాత్తు ఎస్ఈ గారి ఆఫీస్సులలో ఒక జూద గృహం నిర్వహింప బడుతున్నదట. ఉద్యోగులు రాత్రింబవళ్లు అక్కడే గడపడంతో పాటు, స్థానిక రౌడీ మూకలూ చేరి ఆగం చేస్తున్నాయట. పేకాటలో డబ్బు పోయిన వారికి పందకు ఐదవై రూపాయల వడ్డీతో అప్పులిచ్చి, జీతం రాళ్లు మొత్తం జమ చేసుకునే కాబూలీలు అక్కడే చేరి వున్నారట. ఒక గృహిణి చాలా దీనంగా, జాలి గొల్పుతూ జాబు వ్రాసింది.

ఎస్ఈ గారూ, తప్పు సరిదిద్దుకోలే ఉంటే పొరబట్టు పలసి వస్తుంది.

థాయిలాండ్

7 పేజీ కొరవ

వాతావరణం లేదు. తైవాన్, థాయిలాండ్ దేశాలలో విజ్ఞులకు వాడే నీటి నాణ్యతను పరిశీలిస్తే, మన రైతులు వాడేనీరు చాలా పరిశుభ్రమైనదనే భావించాలి. వైరస్ కేవలం జల కాలుష్యం వల్ల వ్యాప్తి చెందే వ్యాధి కాదు. స్వచ్ఛమైన బంగాళా ఖాతం నీటిలోనూ విస్తృతంగా వున్న వైరస్ క్రిముల సాంద్రతను బట్టి దీన్ని అర్థం చేసుకోవచ్చు. పరిశ్రమ మరి కొంత కాలం నడిచి, చెరువుల సంఖ్య పెరిగిన తర్వాత కాలుష్యం ఏర్పడి వుండేదేమో కాని, ఇప్పుడు అది సమస్య కానేకాదు. తమ తప్పులు కప్పి పెట్టుకోవడానికి కొందరు అధికారులు, పెద్ద కంపెనీల ప్రతినిధులు నెపం చిన్న రైతుల మీదకు నెడుతున్నారు.

ఈ వ్యాధులు నివారణీయాలాయా అన్నది రైతులను కలిచి వేస్తున్న ప్రశ్న. ప్రపంచంలోని ఏ శాస్త్రవేత్త కూడా ఈ విషయంలో గ్యారంటీ ఇవ్వలేక పోతున్నారు. ఏ రకం వైరస్‌కూ మందు లేకపోవడమే దీనికి కారణం. మనుషులకు సోకే వైరస్‌లకే ఇప్పటి వరకు మందు కనిపెట్టడం జరగనపుడు రొయ్యలకు ఎవరు మందు చెప్తారు? కేవలం నివారణ ద్వారానే తప్ప, చికిత్సతో ఈ సమస్యను పరిష్కరించుకోలేము. కానీ నివారణ పద్ధతులేమిటన్నది అయోమయమే! వైరస్ క్రిమి దేని ద్వారా చెరువులలోకి ప్రవేశిస్తుందన్న విషయం నిర్ధారణైతే, ఆ విషయంలో జాగ్రత్త పడవచ్చు. కానీ అదే తెలనప్పుడు చెయ గల్గినదేముంది?

రొయ్య పిల్లలు, మేత, కాలువల్లోని నీరు, కాకులు, కొంగల వంటి పక్షులు, వ్యాధి సోకిన చెరువుల్లో వాడే వలలు ఇతర పరికరాలు వ్యాధి వ్యాప్తి చేయడానికి అవకాశమున్న మార్గాలు. వీటన్నింటిలోనూ సరైన జాగ్రత్తలు పాటిస్తే కొంత వరకు ప్రమాదాన్ని నివారించుకోవచ్చు. ఈ విషయంలో థాయిలాండ్ అనుభవాన్ని నిశితంగా పరిశీలించ వలసి వుంది. రెండేళ్ల క్రితం వారికి ఎల్లోహెడ్ వైరస్ సోకినప్పుడు ప్రభుత్వ పరంగా, కంపెనీల పరంగా విస్తృతమైన పరిశోధనలు, శిక్షణ నిర్వహింప బడినాయి. రిజర్వాయర్ పద్ధతి కనిపెట్టి సమస్యను అధిగమించారు. రైతులకు, కంపెనీలకు మధ్య పూర్తి సహకారం వుండింది. చెప్పిన పద్ధతులలో రైతులు క్రమ శిక్షణాయుతంగా నడుచుకున్నారు. ఆ అనుభవాన్నుంచి కొంతైనా నేర్చుకుంటే మనమూ ప్రస్తుత సమస్యను ఎదుర్కోవచ్చు. కాని అంతటి క్రమశిక్షణ మనలో వున్నదా అన్నదే సందేహం.

అయితే కేవలం రిజర్వాయరు పద్ధతి, క్లోరిన్ ట్రీట్‌మెంట్‌ల ద్వారా రొయ్యలను బ్రతికించుకోగల మన్నది ఆపోహ మాత్రమే. ఎల్లోహెడ్ వైరస్ క్రిముల నివారణకు మాత్రమే ఈ పద్ధతులు పనిచేసినట్లు దాఖలాలున్నాయి. కాని వైట్ స్పాట్ వైరస్‌ను నివారించిన దాఖలాలు లేవు. ఇప్పటి మన సమస్య అదే కదా?

క్రాప్‌హాలిడే ద్వారా కొంత వరకు మేలు జరుగు తుందని చెప్తున్నారు. కాని క్రాప్‌హాలిడే అవసరమా? ఏ రూపంలో అది వైరస్‌ను నివారిస్తుంది? ఎంత కాలం చెరువుల్ని ఖాళీగా పెట్టాలి? అనే ప్రశ్నలకు శాస్త్రీయమైన సమాధానాలు లేవు. జపాన్‌లో ఈ వ్యాధి సోకినప్పుడు రెండేళ్ల పాటు సాగు నిలపమని ఆ దేశ ప్రభుత్వం సూచించింది. రైతులు పాటించారు. తాము సమస్యను అధిగమించినట్లు వారు చెప్తున్నారు. అయితే రెండేళ్లపాటు చెరువులను ఖాళీగా పెట్టగల ఆర్థిక స్తోమత మన రైతులకు, కంపెనీలకు కూడా లేదు. ఆర్థిక పత్తిడిని తట్టుకోలేకపోవడం అసాధ్యం. పాలిటీ అన్నీ ఉండా సాగు కొనసాగించడానికి ప్రయత్నించిన చైనాలో ఈ వ్యాధి నివారణ కాలేదంటోంది.

వైరస్ క్రిమి జీవన పరిమితి రెండేళ్లు మాత్రమేనని, అంతకాలం సాగు నిల్పితే దానంతటదే అంతరించి పోతుందని జపాన్ శాస్త్రవేత్తల అభిప్రాయం. అయితే కాలువలు, నదులకు మాత్రం పరిమితమైన వృయూ [illegible] సాగునిలిపి, వైరస్ వ్యాప్తి చెందని [illegible] కల్పిస్తే, దానంతటది [illegible] అవకాశం వుంది. కానీ [illegible] జలాలలోని వైరస్ క్రిములున్నాయని ధృవపడినప్పుడు అవి ఎట్లా మాయమౌతాయి? దిల్యూషన్ ఎలా తుందా? ఇవన్నీ ప్రశ్నలే! ఇవన్నీ సందేహాలే!

ఏది ఏమైనప్పటికీ వున్న వనరులన్నీ ఊడ్చి తెచ్చి, పెళ్లాం మెడలో నగలతో సహా తాకట్టు పెట్టి రొయ్యల చెరువులపై పెట్టుబడి పెట్టిన రైతులు, రొయ్యలను మర్చిపోండి అంటే ఏమైపోతారు? వారు తిరిగి మనుషులుగా బ్రతక గలరా? అది సాధ్యమయ్యే పనేనా? ఏదో ఒక రూపంలో ఈ సమస్యకు పరిష్కారం వెతకాలి కాని, సులభంగా పరిశ్రమను వదిలేయమనడం ఘోరం కాదా? అన్యాయం కాదా? భారత దేశంలో ఇన్ని శాస్త్రపరిశోధనా సంస్థలు, శాస్త్రవేత్తలు వున్నారే- వారెవరూ ఇంతటి అందోళనా కరమైన, ఇన్ని వేల మంది రైతుల చావు బ్రతుకుల సమస్యను ఎందుకు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు? అన్నివేల కోట్ల పెట్టుబడి వృథా అయిపోతుంటే ప్రభుత్వం ఎట్లా చూస్తూవుంది పొగల్చుతున్నది? పరిష్కారాన్ని ఎందుకు అన్వేషించడం లేదు.

ఆకాశాన్ని తల క్రిందులు చేసైనా సరే వైరస్ వ్యాధుల బారినుంచి రొయ్యలను రక్షించవలసిందే. ఈ విషయంలో జపాన్, అమెరికన్, తైవాన్ శాస్త్రవేత్తలు వెలిబుచ్చిన వివిధ మార్గోపాయాలను పైవారం చర్చించుకుందాం!

కృష్ణవేణమ్మకు కన్నీటి నీరాజనం

స్వర్గీయ అకుల కృష్ణవేణమ్మ గారూ - మీరు నాపై చూపిన ఆదరణ, అనురాగం మరవలేను. మీ కొండంత అండ పోగొట్టుకున్న కుటుంబ సభ్యులకు సానుభూతితో ఊరడించడం మినహా మరేమి చేయగలను? దివినుండి కూడా మీ ఆశీస్సులు కోరుతూ మీకు కన్నీటి నీరాజనం అర్పిస్తున్నాను.

అల్లూరు నాగేంద్ర సింగ్,
శ్రీ సాయిబాబా అండర్
నావల్ నగర్- నెల్లూరు

సణుగుడు

4 వ పేజీ తరువాయి

ప్రచురించారు. [illegible] పత్రికల [illegible]

[illegible] వివేకానంద రెడ్డి [illegible]. జనం [illegible] అందుకొన్నారు. [illegible] నుంచి మొదలు పెట్టి జనం [illegible] రెడ్డి గారి చిన్న కుమారుని వరకు పేరు పేరునా ప్రస్తావించి [illegible] 'సంగతం' [illegible]. జనం [illegible] ఈ రూపంలో వుంది కాని, లేకుంటే [illegible] మారి పోయి వుండేదేమోనన్న భ్రాంతిని కల్గించాయి పత్రికల ఉపన్యాసాలు.

నాలుగు లక్షల మంది ఓటరులకు ప్రథమంగా ఎంపికైన వివేకానంద రెడ్డి నిజంగా అభినందనల పాత్రుడే. అందులో సందేహం లేదు. ఎంతో కష్టపడి, ఎన్నో సంవత్సరాలో శ్రమించి, జనంలో తిరిగి, ఎవరి ఓటు వరకు పోరాడి సాధించుకొన్న గెలుపది. [illegible] టికెట్, [illegible] ఒక ధాటిగా ఈ పదవి [illegible] పోటీలు. ఆ బాధ్యత నిర్వహించడానికి, ఆ [illegible] జనం అభిమానం [illegible] చాలా కష్టపడవలసి వుంటుంది; చాలా మెళకువగా ప్రవర్తించ వలసి వుంటుంది; చాలా వినయంగా వ్యవహరించ వలసి వుంటుంది; ఒళ్లు దగ్గర పెట్టుకొని పని చేయాల్సి వుంది. పదవులు గోడకు కొట్టిన చిలలు కావు. ఎగిరే గాలి పటాల వంటివి; గాలి వాలు ననుసరించి, మెళకువతో దారం కదిలిస్తేనే పైన నిలుస్తాయి; అత్యంత దూరం ఎగిరింది కదా అని

గాలి వాలు ననుసరించి, మెళకువతో దారం కదిలిస్తేనే పైన నిలుస్తాయి;

అత్యంత దూరం ఎగిరింది కదా అని [illegible] దారం [illegible] అధికారంలోకి వచ్చినవారు ఎవరైనా గుర్తుంచుకోవలసిన విషయమిది!

ఈ సమయంలో వివేకానందరెడ్డి మేలు కోరేవారు చేయవలసింది [illegible] సంతృప్తి పరచడం కాదు; తప్పులు ఎత్తిచూపి సరైన దారిలో నడవడానికి సహకరించడం.

[illegible] రాజకీయాలలో [illegible] విషయమిది. కొన్ని రోజులు ప్రాభవంలో, కొన్ని రోజులు గ్రహణంలో [illegible] రాజకీయ [illegible] ఏ రాజకీయ కుటుంబమైనా ప్రజలు [illegible]

[illegible]

వివేకానందరెడ్డి ఈ విషయంలో ఎంత జాగ్రత్త పడితే, అంత చక్కని రాజకీయ భవిష్యత్తు లభిస్తుంది.

హరికృష్ణ

మొదటి పేజీ తరువాయి

[illegible]

థాయిలాండ్

5 వ పేజీ తరువాయి

[illegible]

తరువాయి 7 పేజీలో

భారతం వ్రాసిన ఆరుగురిలో ఐదుగురు నెల్లూరు వారే!

(గతవారం కొరవ)

తిమ్మయ ప్రబంధ యుగంవాడై నందువల్ల భారతంలోని ప్రధాన ఘట్టాలను సుమారు 20 వరకు ఒక్కొక్కి ప్రబంధంగా సంతరించాడు. అందువల్ల అరణ్య పర్వంలోని ఉపాఖ్యానాలను చాలా వరకు విడిచి పెట్టి ప్రధాన కథకు సంబంధించినంత వరకే తీసుకొని 5 ఆశ్వాసాల నిర్వంగా వ్రాశాడు. సోమన తిమ్మయ సంగ్రహించిన అరణ్య పర్వాన్ని విపులీకరిస్తూ 7 ఆశ్వాసాల ప్రత్యేక ప్రబంధంగా సంతరించి, అరణ్య పర్వ అనుబంధమనే పేర రచించాడు.

ద్విపద భారతం

డాక్టర్ ఉడాలి నరసింహశాస్త్రి

కవిత్రయ భారతం అరణ్య పర్వశేషం కాగా - ద్విపద భారతం అరణ్య పర్వ అనుబంధమైంది.

వీరే గాక లింగకవి ద్విపద భారతం పూర్తిగా వ్రాసినట్లు అతను వ్రాసిన సీతా విజయమనే తాళ పత్ర గ్రంథంలో పేర్కొనబడింది. శంకరార్యుడనే కవి కర్ణపర్వం ద్విపదలో వ్రాసినట్లు వుంది. ఒక అజ్ఞాత కవి సభాపర్వం ద్విపదలో వ్రాసినట్లు తెలుస్తున్నది.

మహా భారతం, ద్విపద భారతం వ్రాసిన కవిత్రయ కవులు ఆరుగురిలోను ఒక్క నన్నయను మినహాయిస్తే, మిగతా అయిదుగురు నెల్లూరు జిల్లా వారే. ఈ కీర్తి నెల్లూరు జిల్లాకు రావడం గర్వకారణం.

ఆత్మకూరు బొట్టెపాడు గ్రామాలు జంట గ్రామాలని ఈ క్రింది చాటువుమ ద్వారా వ్యక్తమౌతుంది.

క. "ఉదగిరి రాజ్యలక్ష్మికి
సదనం నెల్లూరు
అద్ది పార్శ్వమణికిన్ వదనంబు
కందుకూరగు
పదయుగళం ఆత్మకూరు బొట్టెపాడున్"

ఒక కాలంలో ఉదయగిరి రాజ్యలక్ష్మికి పాదపద్మాలుగా ఈ రెండు గ్రామాలు ఉన్నట్లు స్పష్టమౌతుంది. ఇది దీనియొక్క చారిత్రక నేపథ్యం.

"అయితే ఆత్మకూరు లేకుంటే బొట్టెపాడు" అనేది ఒక సామెత. ఏ కార్యమైనా చేయాలనుకొన్న వ్యక్తిని ఎవరైనా నిరుత్సాహ పరిస్తే ఆ వ్యక్తి పై సామెత చెప్పడం పరిపాటి. ద్విపద [illegible] కవిత్రయం పుట్టిన [illegible] బొట్టెపాడుకు మొదట [illegible] అనిపేరు. అది విజయ నగర రాజుల పరిపాలనా కాలం నాటి విషయం. తర్వాత మహమ్మదీయ రాజ్యపరిపాలనా కాలంలో ఈ గ్రామం [illegible] గుండారంగా [illegible] కొత్తవాసి ఈ ప్రాంతంలో ప్రవేశిస్తే, వారిని నిర్దాక్షిణ్యంగా హతం చేసేవారట. దీనితో ఈ గ్రామం భటుల పాడుగా మారింది. తర్వాత బొట్టెపాడుగా మారింది. బొట్టెపాడు పోవడమంటె అనాడు స్మశానానికి పోవడమని అర్థం. ఆరోజాలలో ఆత్మకూరు మహారాజుల పాలనాకేంద్రమై, సిరిసంపదలతో కూడి వుంటేది. అంటె ఒక పనిని చేయవలసి వచ్చినప్పుడు ఫలితం ఏదైనాఅందుకు సిద్ధ పడేవారు ఈ సామెతను వుపయోగిస్తారు. ఈ విధంగా బొట్టెపాడు సాహిత్య చారిత్రక ప్రాముఖ్యం కల్గిన [illegible]

ఇక ద్విపద భారత, కవిత్రయ భారతాల తులనాత్మక పరిశీలన పరిశీలిద్దాం. కవిత్రయ భారతం వ్యాస ప్రోక్తమహాభారతానికి ధర్మస్వరూప వ్యాఖ్యానం. వ్యాస భారతానికి అనువాద ప్రాయం. ద్విపద భారతం కవిత్రయ భారతానికి అనుకరణ ప్రాయం. ద్విపద భారత కవులు కవిత్రయ భారతాంశాలను కొన్ని పట్టుల సంగ్రహించడం, అనుకరించడం, కల్పించడం, విపులీకరించడం, అన్యథా కల్పనలు అనే అంశాలతో రచనసాగించి యున్నారు. ద్విపద భారత కవులు సమాస భూయిష్ట రచన వదలి, వ్యాకరణ నియమాలు ఉల్లంఘించి, ఛందో నియమాలు సడలించి, భారత కథాసారాన్ని సులభమైన భాషలో పామరులకు అందజేయడానికి జాను తెనుగును వుపయోగించి, వర్ణనా బాహుళ్యాన్ని, శాస్త్ర ప్రసంగాలను అసంబద్ధ ఉపాఖ్యానాలను తొలగించి భారత రచన సాగించారు. కవిత్రయ భారతంలో లేని వొకప వద ప్రయోగాలు, పలుకు బడులు, తెలుగు నుడికారపు సొంపులు తమ రచనలో తీర్చి దిద్దారు.

కవిత్రయంలో నన్నయది కథా కథన శైలి. తిక్కనది నాటకీయ శైలి. ఎఱ్ఱనది వర్ణనాత్మక శైలి. కాని ద్విపద భారత కవులు 16 శతాబ్దానికి చెందిన వారవడం వల్ల తమ రచనలో వీరు ప్రబంధ రచనా విధానాన్ని పాటించారు. కాబట్టి ద్విపద భారతం రచనా విధానంలో ఏక కర్తృకంగా భాసిస్తుంది. అదే దీని ప్రత్యేకత.

కవిత్రయ భారతంలో లేని విషయాలను ద్విపద భారత కవులు విపులీకరించారు. వరస నరుడు మత్స్యగంధిని జూచి పరాశరుడు. వ్యాస భారతంలో "దివ్యాం తాం వాసవీం కన్యాం చకమే చారుహాసినీం"

అంటారు అంటె అమెను చూచినంతనే పరాశరుడు వరించాడని అర్థం. నన్నయ తన భారతంలో పరాశరుడు మత్స్యగంధిని గాంచినప్పుడు మదన పరవశుడై "చక్కని వసుగర చీఱోడు జపసమేక్షణుఫై చెలువు దృష్టి" - అని మత్స్యగంధి సౌందర్యాన్ని వర్ణించారు. ఈ ఘట్టంలో తిమ్మయ భామినీమణి [illegible] కుచముల పొంగు కుచుల తెలుపును, నయన విభ్రమము, నడుము లేమి" అని మత్స్యగంధి పరాశరుని పరవశింపజేసినట్లు విపులీకరిస్తూ మత్స్యగంధి సౌందర్యానికి శృంగార పరికల్పన చేకూర్చుతూ " కవితా వనితా నైవ నిరసా స్వయమాగతా" అన్న సిద్ధాంతానికి అనుగుణంగా స్త్రీ సుందియే శృంగార ఉద్దీపన మేర్పరచబడెనని భావించి మత్స్యగంధియే పరాశరుని మరులుగొన్నట్లు కవా రమణీయకతను కల్గించి సమయజ్ఞతను ప్రదర్శించాడు. ఈ ఘట్టంలో మత్స్యగంధిని వ్యాసుడు దైవకన్యగా చిత్రించగా, నన్నయ రాజకన్యగా వర్ణించాడు. తిమ్మయ పల్లెపట్టులలో మనం నిత్యం చూచే ముగ్ధ మనోహర జాలరి పడుచుగా రూపొందించి, ద్విపద భారతానికి దేశీ రచనా వైశిష్ట్యం కల్గించడంలో చరితార్థుడైనాడు.

మత్స్యయంత్రాన్ని [illegible] అర్జునుడు ద్రౌపదిని గెల్చుకొన్న పిదప రాజలోకమంతా అసూయ చెంది ద్రుపదునిపైకి పోరాటానికి వచ్చారు. ఈ ఘట్టంలో నన్నయ "కర్ణుండునే విజయుండు ఒంగొరుల చుల్కం[illegible] [illegible] కర్ణాంతంబగు చుండగా" అని [illegible] వర్ణించాడు తిమ్మయ ఈ [illegible] ద్రౌపదీ అర్జునుల వివాహాగ్నిగా వర్ణించి ప్రబంధ ముద్రవాహరించినాడు. "అన్యోన్య శరధారలం బడిన కన్యా వివాహాగ్నిగతి మండుచుంతెలాజల గతిహార ల తలందురునిషా వీరాలా పరవము రాసియై వేదమంత్ర ధ్వనివోలి" అని సమరాయుధాగ్నిని వైవాహికాగ్నిగా, యుద్ధ పరికరాలను హోమ సాధనాలుగా, రక్తరాశిని అభ్యుధారగా, విరిగిన రథాల్ని సమిధలుగా, వీరుల అలాపాలను వేద మంత్రధ్వనిగా చిత్రించి ద్రౌపదీ అర్జునుల నైచి కవితా వాహిస్సిగా చిత్రించి తిమ్మయ తన అసాధారణ ప్రజ్ఞాపాటవాన్ని చూపినాడు. చతురంగ సేనలు అవి సాధారణంగా వాతేనైనా సమూహాన్ని " కరివాడు, హరివాడు, కాల్బలవాడు, నరథంబు వాడినై" అని తెలుగు నుడికారపు సొంపును కల్గించి ద్విపద భారతానికి దేశీయతా ముద్ర వాపాదించినాడు.

(కొరవ పైవారం)

మున్సిపాలిటి
4 పేజీ కొరవ

ఆయన కుమారుడు సినిమాలలో నిలదొక్కు కొనేందుకు దగ్గరుండి సహాయ పడుతున్నారట. వారానికి ఒకసారి నెల్లూరు రావడం; ఆక్ర యజమానుల నుంచి లక్షో, అరలక్షో దండుకోవడం, మళ్లీ రైలెక్కి మద్రాసులో వాలడం ఆయన నిత్యకృత్య ధర్మమట.

సన్నికిలు జరిగి, కౌన్సిల్ ఏర్పడి, ప్రశ్నించే వారు వచ్చేసరికి భయపడి వెళ్లి పోయారు. గత వారం పది రోజుల నుంచి ఆయన ఆఫీసుకు రావడం లేదు. ఒక్కొక్క ఫైలూ పరిశీలించి చూడబోతే అవినీతి కంపుతో ముక్కులు పగిలి పోయేట్లున్నాయి.

ఏమిటీ దుర్మార్గం? ఏమిటి విచ్చలవిడి? ఒక్క అధికారి స్వార్థం కోసం మొత్తం టౌన్‌లో ప్లానింగ్ చిందర వందరై పోవాలా? కొత్త చైర్మను, కౌన్సిలర్లు కలిసి ఈ అవినీతి భాగోతాన్ని వెలికి తీయడం అవసరం. టౌన్‌లో ఐదేసిల వాలుగైదేళ్లలో నిర్మితమైన అక్ర కమర్షియల్ కాంప్లెక్సులు, అపార్ట్‌మెంట్సను; అప్పుడు నిర్మాణంలో వున్న, వాటిని సర్వే జరిపించి వాటి ఫైళ్లను విడివిడిగా పరిశీలించడం అవసరం. కేవలం ప్లాన్ లేక పోవడమే తప్పు అయితే పెనాల్టీతో సహా ఫీజు దండడం; రూల్సుకు విరుద్ధంగా కట్టి వుంటె నిర్మాగమాలంగా ఆ భాగాలు కూలగొట్టడం జరగాలి. అంతటి తీవ్రమైన చర్య తీసుకొంటే, తప్పు జరిగిపోయిన అనర్థాలలో కొంతైనా సర్దుబాటు చేయడం అసాధ్యమౌతుంది. పత్రికలకు, మొగమాటాలకు అతీతంగా ఈ చర్య తమకో గల్గితే చైర్మన్ గారు ప్రజల అభినందనలకు పాత్రు లౌతారు; మునిసిపల్ ఖాళీ ఖజానాలో పది రూకలు చేరుతాయి.

జిల్లావార్తలు
5 పేజీ కొరవ

అతిథులుగా విచ్చేశారు. మున్సిపల్ చైర్మన్ పి. సునీల్ కుమార్, లైన్ గవర్నర్ డాక్టర్ వై.వి. ప్రభాకర రెడ్డిలను ఈ సందర్భంగా సన్మానించారు.

గూడూరు టవర్ క్లాక్ బాగు పడేదెప్పుడు?

ప్రజలు సమయం తెలుసు కొనేందుకు వీలుగా వుంటుందని గూడూరు మునిసిపల్ బస్టాండ్‌లో ఒక దాత చాలా కాలం క్రితం టవర్ కట్టించాడు. నిర్వహణ భారం వహించ వలసిన మునిసిపాలిటీ ఎప్పటి లాగే వుదాసీన వైఖరి చూపిస్తున్నది. టవర్ నాలుగు వైపుల వున్న గడియారాల్లో ఒకటి అదృశ్యమై పోయింది. మిగతా మూడు కదల కుండా మొరాయించాయి. గడియారాలు పనిచేయని విషయం పట్టణ ప్రజలకు తెలుసు. కాని గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే వారు ఈ విషయం తెలియక తికమక పడిపోతున్నారు. కొన్నిసార్లు సమయానికి ఎక్కవలసిన రైళ్లు, బస్సులు అందుకోలేక పోతున్నారు. పది మందికి ఉపయోగ పడే ఈ టవర్ క్లాక్ మరమ్మత్తు చేయించే విషయాన్ని చైర్మన్ పరిశీలిస్తే బాగుంటుంది.

రాజీనామాలకు కారణం మేనేజిమెంట్ కాదు!

జల్లూరు కాలేజిలో అందరూ ప్రిన్సిపాల్ అని 7 తేది పత్రికలో మేము వ్రాసిన వార్తకు రాజీనామా చేసిన ప్రిన్సిపాల్లందరూ మా ఆఫీసుకు వచ్చారు. ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ విషయమై అభివృద్ధి విరోధక రాజకీయ నాయకుల ధోరణి నచ్చక పోవడంతో పాటు, అనారోగ్యంతో తాను రాజీనామా

శివారెడ్డి పద్యాలు

పాఠకుల పద్యాలు

[illegible] పద్యాలు [illegible]
[illegible] ప్రేమ [illegible]
[illegible] నాకు [illegible]
[illegible] శ్రమలు దేనికంట!

ఆదినాలువేరు

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

చేసినట్లు ఫిజిక్స్ లెక్చరర్ రమణా రెడ్డి చెప్పారు. వ్యక్తిగత సమస్యలతో తాను రాజీనామా చేసానని జువాలజీ లెక్చరర్ రత్నం వివరిస్తూ కామెర్సయా విధులు సక్రమంగా నిర్వహించేందుకు మేనేజిమెంటు చక్కని సహకారం అందించి, ప్రోత్సహించం దన్నారు. మాజీ ప్రిన్సిపల్ రామచంద్రా రెడ్డి గారు మాత్రం కళాశాల పాలకవర్గ కమిటీని 1994 జనవరి నుండి సమావేశ పరచ లేదని, నియామకాల పై కొన్ని అరోపణలు చేశారు. జల్లూరు కాలేజి 'లోగుట్టు' అందరికీ తెలిసిందే.

50 క్రితం ఈవారం

(3 వ పేజీ కొరవ)

పొదలకూరు, రాపూరు, [illegible], సింగరాయకొండ, కావలి, నెల్లూరు, గూడూరు, నాయుడుపేట లా ప్రదేశములు ప్రభుత్వ కేంద్రములుగ నిర్ణయింప బడినవి. [illegible] పైటిసములను 100 తూముల తూకము రు.32 వంతున అమ్మవలెను. ఇతర ప్రదేశములలో అమ్మినపుడు, ఆ ప్రదేశమునకు దగ్గరవుండు ప్రభుత్వ కేంద్రానికి తీసుకొనిపోవుటకు అగుఖర్చులను పై వెలలో మినహాయించు కొనవలెను.

ఈ ఉత్తర్వు [illegible] ఉల్లంఘించినవారు 3 సం.ల వరకు కఠిన [illegible] లేక జరిమానాకు లేక రెండిటికి పాత్రులు. ఈ ఉత్తర్వు 6-4-45 తేది నుండి అమలులోకి వచ్చినది.

పంచాంగం

భరణీ కార్తె

27 తేది గురువారం [illegible] భరణికార్తె, [illegible]

ముహూర్తములు

23 తేది ఆదివారం ఉదయం 8.44 [illegible]
24 తేది సోమవారం ఉదయం 10.15 [illegible]

[illegible]

తే 22	[illegible]	రా.గ.	12.15
తే 23	[illegible]	రా.గ.	10.34
తే 24	[illegible]	రా.గ.	9.21
తే 25	మంగళ [illegible]	రా.గ.	8.2[illegible]
తే 26	బుధ [illegible]	రా.గ.	8.30
తే 27	గురు [illegible]	రా.గ.	7.58
తే 28	[illegible]	రా.గ.	8.42

స్వయంపాకుల శ్రీనివాసులు.



కుష్బూకు ప్రభు విడాకులిచ్చేశాడు!

నిజం నిలకడ మీద తెలుస్తుందంటారు. శివాజీ గణేశన్ పుత్రుడు ప్రభు, కుష్బూను రహస్యంగా వివాహమాడాడని ఇదివరకు చాలా పత్రికలు ప్రచురించాయి. కాని, అది నిరాధారమైన వార్త అని ప్రభు, కుష్బూలు ఇద్దరూ ఖండించారు. ఆ తర్వాత ఆ విషయాన్ని అంతగా ఎవరూ పట్టించుకోలేదు. ప్రభు సరసన నటించే అవకాశాలు కుష్బూకు బాగా తగ్గాయి. ఇటీవల ఎందుకో అభిమానులకు పంపే ఫోటోల మీద 'కుష్బూ ప్రభు' అని కొత్తగా సంతకం పెట్టడం మొదలెట్టిందట కుష్బూ. అది ప్రభు ఇంట్లో ఒక చిన్న సైజు గొడవను లేవదీసింది. శివాజీ గణేశన్‌కు ఊపిరాడక ఓపెన్ హార్ట్ సర్జరీకి ఆపరేషన్ చేయించుకోవడం కోసం అపోలో హాస్పిటల్‌లో చేరాడు. గొడవ తీవ్రరూపం దాల్చిందేమో! ఇక రహస్యం బట్టబయలు అన్నట్లు- ఈ రచ్చ. ఒత్తిడి భరించలేక కుష్బూకు విడాకులు ఇస్తున్నట్లు పత్రికల వారికి తెలియజేశాడు ప్రభు.

జమున కూతురి సరసన నటిస్తానంటున్న ఎన్టీఆర్!

ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుకు సినిమా వాంఛ ఇంకా తీరినట్లు లేదు. డి. రామానాయుడు రికార్డింగ్ థియేటర్‌కు ప్రారంభోత్సవం జరిగినప్పుడు "నా మూడవ చిత్రంలో కూడా మిమ్మల్నే హీరోగా వెయ్యాలని నా కోరిక" అని అనగానే రామారావు 'తనకే స్వంతమైన స్టయిల్‌లో- "హహహ... అయామ్ రెడీ... - అదిగో జమునగారి అమ్మాయి సరసన కూడా నటించాలని వుంది" అన్నారు.

రాంబంటు

బాపు దర్శకత్వం, ముళ్ళపూడి వెంకట రమణ రచనతో విజయచాముండేశ్వరి పిక్చర్స్ నిర్మించే "రాంబంటు" చిత్రంలో రాజేంద్ర ప్రసాద్, సత్యనారాయణ, కోట శ్రీనివాసరావు, ఎ.వి.ఎస్. నటిస్తున్నారు. సంగీతం: ఎం.ఎం. కీరవాణి.

"బాలరాజు - బంగారు పెళ్ళాం"

"ఏప్రిల్ 3 నుండి నెల్లూరులో బస్సు - లారీ ఛేజింగ్ వంటి సన్నివేశాలు చిత్రీకరించాం" అన్నారు తేజస్విని ప్రొడక్షన్స్ వారి "బాలరాజు-బంగారు పెళ్ళాం" చిత్రానికి దర్శకత్వం వహించిన వై. నాగేశ్వరరావు. ఈ చిత్రంలో సుమన్, సౌందర్య, ఇంద్రజ, సత్యనారాయణ, కోట శ్రీనివాసరావు, గిరిబాబు, గుండు హనుమంతరావు, అన్నపూర్ణ, శోభాలత పాత్రధారులు. సంగీతం: ఎం.ఎం. కీరవాణి; సమర్పణ: వి. శ్రీధర్‌రెడ్డి.

మూవీ ఛానెల్స్

కొత్తగా మూవీ ఛానల్స్ వచ్చేస్తున్నాయి. ఇంట్లోనే కడుపులో చల్ల కదలకుండా కూర్చొని ఒకేరోజు అయిదారు చక్కని పాత చిత్రాలు చూసి తరించవచ్చు. ఎంతటి మహత్తరమైన అవకాశం? ఇక థియేటర్‌కు వెళ్ళి ఇప్పుడు తయారయ్యే చెత్త చిత్రాలను చూసే ఓపిక ఎవరికుంటుంది? కొంత మంది నిర్మాతలు కేవలం మూవీ ఛానల్స్ కోసమే కొత్త చిత్రాలు తయారు చేస్తారట.

మద్రాసు సినిమా వార్తలు

"సిసింద్రీ" మాతృక ముందే చూసే అవకాశం

నాగార్జున తన పుత్రుడు చిరంజీవి అఖిల్ ప్రధాన పాత్ర ధారిగా "సిసింద్రీ" చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. కాని, దాని మాతృక 'బేబీస్ డే అవుట్' ఆంగ్ల చిత్రమని ఇటీవలే విశదమయ్యింది. స్టార్ టి.వి.లో త్వరలోనే ప్రదర్శిస్తారట. తెలుగు చిత్రం విడుదలయ్యే లోగానే ఆ ఆంగ్ల చిత్రాన్ని చూడవచ్చు.

రెడిమేడ్ కథలు

మన హీరోలను దృష్టిలో పెట్టుకొని తయారు చేసిన కథలకు కాలం చెల్లుతోంది. రెండు మూడు నెలలు కూర్చుని కొత్త కథలు తయారు చేసుకునే ఓపికా లేదు. బజారు కెళ్ళి ముప్పై లక్షలు- యాభై లక్షలైనా రెడిమేడ్ కథలు- అందునా నిరూపించబడినవి కావాలట. నిరూపించబడినవి అంటే, ఇతర భాషలలో హిట్ అయినవి. దానిని మన వాతావరణానికి తగ్గట్టు మార్చాలంటారు కొందరు. మార్చడమంటే ఒరిజినల్‌ను మరోలా తీయడం! అందుకు ఫలితం ఇంకోలా వస్తోందిప్పుడు. ప్రేక్షకుల అభిరుచులు మారుతున్నాయి. కాని, హీరోలకు ఫలానా ఇమేజ్ ఉందని అదే మూసలో చిత్రాలు రూపొందిస్తున్నారు దర్శక నిర్మాతలు. అందుకే చిత్రాలు అడ్రస్ లేకుండా పోతున్నాయి. కొనుగోలుదారులు బాగా జాగ్రత్త పడిపోతున్నారు. రానున్నది కష్టకాలం.

ఉత్తరక్రియలు





ఆకు కృష్ణవేణమ్మ

నీ ఆదరణ, అభిమానం, ఆప్యాయత మరువలేము
10.4.95 తేది మమ్ము దుఃఖసాగరమున ముంచి
నీవు దివికేగావు. నీ ఆత్మకు
చిరశాంతిని కలుగజేయమని భగవంతుని
ప్రార్థించడం తప్ప మరేమీ చేయలేని

ఆకు వెంకట రమణయ్య - భర్త

కుమారులు - కోడళ్లు

ఆకు ఆదిశేషయ్య - వెంకట సుబ్బమ్మ

ఆకు సుబ్బారావు - అమ్మణ్ణి
ఆకు పుండరీకాక్షం - పుష్పలత

మనుమళ్లు - మనుమరాళ్లు

వెంకటశేషయ్య - వెంకటలక్ష్మీలత
బాలకృష్ణ - రజని

వెంకట సుజాత, వెంకట సుగుణ
వెంకటశేషసాయి, లీలామోహన్,
సరస్వతి

మునిమనుమడు:రవితేజ

ఉత్తరక్రియలు

24.4.95	సోమవారం	శిలోద్వాసన
25.4.95	మంగళవారం	సపిండీకరణం (పొత్తర్లు)
26.4.95	బుధవారం	వైకుంఠ సమారాధన

నెల్లూరు, బాలాజీనగర్, వాసవి నగర్‌లోని మా స్వగృహమున జరుగును.

ఐతెంప్ కృష్ణ కథలు ఆవిష్కరణ సభలో రచయితకు మెమెంటో అందజేస్తున్న ఎం.ఎస్.రెడ్డి. ఫోటోలో మంత్రి దాశి వీరభద్రరావు. ఆంధ్రప్రభ వారపత్రిక ఎడిటర్ వాకాటి పాండురంగారావు వున్నారు.

జనవాణి

3 పేజీ తరువాయి

వెళ్తాయో, ఎప్పుడు పోతాయో తెలియక ఈ ప్రాంతవాసులు గాంధీబొమ్మ వరకు నడవాల్సి వస్తున్నది. బాలాజీ నగర్‌లో ముఖ్యమైన సెంటర్లైన పాలకేంద్రం, పెద్దల రేవు సంగం బ్రిడ్జి, మునిసిపల్ రీడింగ్‌రూము, ఎసినగర్, సీతారామ మందిరము, సరస్వతి నగర్ ప్రాంతాల్లో టైమింగ్ తెలియ జేసే బోర్డులు తగిలించాలి.

నెల్లూరు. -పి.వి. కృష్ణ

అవసరం వున్నచోటే వాటర్ స్కీంలు!

నెల్లూరు జిల్లాలో వెయ్యికి పైగా పంచాయితీలున్నాయి. వీటిలో 550 గ్రామాల్లో మంచినీటి పథకాలున్నాయి. వాస్తవంగా ఈ పథకాలను నీటి సమస్య వున్న గ్రామాల్లో ఏర్పాటు చేస్తే అందరూ సంతోషిస్తారు. కాని అలా జరగకుండా నాయకుల ప్రమేయంతో పుష్కలంగా నీరున్న గ్రామాల్లో కూడా ఈ పథకాలు ఏర్పాటు చేశారు. స్కీముల్లో 1/4 వంతు కూడా సక్రమంగా పనిచేయడం లేదు. జిల్లా అధికారులు ఈ విషయం పై సర్వే నిర్వహిస్తే వాస్తవాలు వెల్లడవుతాయి. దండగమారి స్కీంలు అమలు జరుపకుండా, యధార్థంగా నీటి సమస్యవున్న గ్రామాల్లో కలెక్టర్ సర్వే నిర్వహించి వ్యాయం చేకూర్చాలి.

గుడ్లూరివారిపాలెంపూరు. వెంకటరెడ్డి

విచారణ చేయించండి!

సారా వ్యాపారులను కాపాడినారని తెలుగు దేశం వారిపై కాంగ్రెస్ వారు, వీరిదే నేరమని వారు ఈ మధ్య పత్రికల్లో ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటున్నారు. పత్రికా ప్రకటనలతో సరిపెట్టుకోకుండా ఇరువర్గాలు వాస్తవాలు విచారించమని తమ దగ్గరున్న ఆధారాలను జిల్లా కలెక్టర్‌కు ఇస్తే సరిపోతుంది.

నెల్లూరు.-టి.వి. వెంకట నారాయణ.

ట్రాఫిక్ పోలీసు నిర్లక్ష్యం!

నెల్లూరులో ట్రాఫిక్ పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. ట్రంకురోడ్డులో సిమెంట్ రోడ్డు వేసింది మొదలు రోడ్డుపై తోపుడు బండ్లు, ఆటో రిక్షాలు నిలపడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కాని ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం మానేశారు. సండే మార్కెట్ పేరుతో ఆదివారం ట్రంకురోడ్డుపై దుకాణాదారుల వద్దనుంచి మామూళ్లు తీసుకుంటున్న పోలీసులు వీటిని గురించి పట్టించుకోవడం మానేశారు. లైఫరకేషన్ పేరుతో విజయమహల్ గేటు వద్ద నిర్మించిన తిరైడర్ల వద్ద ట్రాఫిక్ నిబంధ పద్ధతులు అమలౌతున్నాయి. ట్రాఫిక్ విషయంలో ఇంతకు ముందు [illegible] నిర్ణయాలు అమలు జరగలేదు. కొత్త ఎస్పీగారు ఈ విషయమై సర్వే నిర్వహిస్తే మంచిది.

నెల్లూరు. -ఎం.వి. నరసింహులు.

గేయధార బాగుంది!

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 1 తేదీ దూరదర్శన్ వారు ప్రసారం చేసిన యాచేంద్ర గేయధార బాగుంది. సాహిత్య, సంగీత, సమ్మేళనం అలవోకగా కొనసాగితే ఎలా వుంటుందనే కొత్త రూపుకు అర్థవంతమైన ఆకృతి నిచ్చింది. సాహిత్య అవధానంలో 'నిషిద్ధాక్షరి' మాదిరిగా నిషేధించిన అనంతరం పద్యాన్ని పూర్తిచేసి అలవోకగా చెప్పే అవకాశం అవధానికి వుంది. అయితే ఈ గేయధారలో పదం తర్వాత పదాన్ని సాహితీ పుద్దండులైన తిరుమల రామచంద్రరావు నిషేధం చేపట్టి అవరోధం కల్గించినా సాహిత్యం చెడకుండా సంగీత ధార ప్రక్కత్రోవ పట్టకుండా సాగించారు యాచేంద్రగారు. అనాటి తెలుగు టి.వి. కార్యక్రమాలలో ఉగాది ప్రారంభంగా సాగిన గేయధార ప్రోగ్రాం హైలెట్. అవధాన ప్రక్రియలకు నూతన పోకడ కల్పించిన సంగీతావధాని నెల్లూరు జిల్లా వాసి కావడం అభినందనీయం.

నెల్లూరు. -ఎం. ప్రభాకరరావు.

పెట్రోల్ బంక్‌లో కూడా ఎస్టిమేటా?

టౌన్‌లో యే అంగడికైనా వెళ్లండి; ఏవస్తువైనా కొనండి; కాగితాల మీద యేదో ఒకటి గీకి అదే బిల్లు క్రింద ఇచ్చివేస్తున్నారు. అడిగితే, టాక్స్ ఎక్స్ట్రా అవుతుందంటారు. అటు కొనే వాండ్లను మధ్యపెట్టి రసీదు లివ్వకుండా, ఇటు ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులెగనామం పెడుతున్నారు. ఈ విషయం కమర్షియల్ టాక్స్‌వారికి, ఇన్‌కంటాక్స్ వారికి, ఇతర ప్రభుత్వాధికారులకు తెలియదా? తెలుసు. వారికి వారివి ముట్టుతున్నాయి కాబట్టి వదిలేస్తున్నారు. ఇది ఎప్పుడూ జరుగుతున్నదే; అందరూ గమనిస్తున్నదే. అయితే ఆశ్చర్యకర విషయమేమిటంటే -పెట్రోల్ బంకులలో డీజిల్, పెట్రోలు అమ్మకాలు. ప్రతిదీ లెక్కలోకి వస్తుంది; నెల్లూరు టౌన్‌లో ఒక పెట్రోలు బంకులో కారుకు పెట్రోలు పోయించుకొని రసీదు అడిగితే గాని ఇవ్వలేదు. ఇచ్చిన రసీదును కొంచెం దూరంగా పోయి చూస్తును కదా! ఎస్టిమేషన్ అని వుంది. వెనుకకు పోయి బంక్ వాళ్ళను అడిగేందయ్యా రసీదివ్వకుండా ఎస్టిమేట్ అని ఇచ్చారంటే. పర్వాలేదు సార్ అన్నాడు. పెట్రోలు బంకుల్లోనూ ఇంత మోసమా?

నెల్లూరు. -ఎమ్.అలీ.

గేయధార బాగుంది!

ఉగాది రోజు టౌన్‌హాల్‌లో జరిగిన యాచేంద్ర గేయధార ప్రేక్షకులను అలరింప జేసింది. గేయధార అష్టావధానం, శతావధానం కన్నా కష్టతరమని చూస్తుంటే ప్రతి ప్రేక్షకుడూ అభిప్రాయానికి వస్తాడు. యాచేంద్ర గారు ఈ వయస్సులో కొత్త ప్రక్రియకు శ్రీకారం చుట్టడం అభినందనీయం. ఆ రోజు టివిలో వుదయం 10 గంటలకు యాచేంద్ర గారి సంగీత వరస గేయధార సుమారు గంట సేపు హైదరాబాద్ దూరదర్శన్ ప్రసారం చేసింది. ఈ గేయధారను పుర మందిరంలో జరిగిన గేయధారతో పోలిస్తే తేడా వుంది. గ్రీన్ మేకప్పులు లేని పోలరు బంతి విసరగా గవాస్కర్ వంటి బ్యాట్స్‌మెన్ సునాయసంగా షాట్లు కొట్టినట్లుగా వుంది. అంటే పృచ్ఛకులు అవధానిని ఇబ్బందులకు గురిచేసే ప్రశ్నలను ఇచ్చే ప్రయత్నం చేయలేదు. గిరిజ కుమారి గారు మాత్రం తమ మంచి మనస్సుతో కొన్ని కొంటె ముచ్చట్లు ఆడ లేదు. అవధాని చేత కొంటె జవాబులు ఇప్పించి ప్రేక్షకులను నవ్వుల జల్లులలో ముంచారు. మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన వర్ధమాన సమాజానికి అభినందనలు.

నెల్లూరు -పి. శంకరదాస్

ఆంధ్రాకు అన్యాయం

బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం కృష్ణా నదిలో మిగులు జలాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వాడుకోవచ్చు. కాని అది శాశ్వత హక్కు కాదు. దరిమిలా మిగులు జలాల ఆధారంగా కొత్త ప్రాజెక్టులను కేంద్రం అంగీకరించ లేదు. అందువల్ల పొరుగు రాష్ట్రాలు అభ్యంతరాలు లేవ నెత్తుతున్నాయి. పైగా కృష్ణా నదిలో కూడా నీటి పరిమాణం క్రమేణా తగ్గుతోంది. తుంగ భద్ర ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం క్షీణిస్తుందువల్ల కర్ణాటక రైతులు అక్రమ వినియోగాన్ని ఎక్కువచేసి ఆంధ్ర ప్రదేశ్ వాటాకు తూట్ల పెడుతున్నారు. పశ్చిమ కనుమల్లో అడవుల క్షయం వల్ల వర్షపాతం తగ్గుముఖం పట్టింది. వీటన్నిటి దృష్ట్యా కృష్ణా మిగులు జలాలు ఎండమావులని పిస్తోంది. వీటిని నమ్ముకొని పథకాలు రూపొందించి వనరులు వృధా చేసుకోవడం కన్నా భారీ ఎత్తున సముద్రం పాలవుతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలి. గోదావరి - కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేయవచ్చు. దీనికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రైవేట్ రంగానికి అప్పగించి సాధ్యమైనంత త్వరగా చేపట్టి ఆంధ్రాకు అన్యాయం జరుగ కుండా చూడాలి.

నెల్లూరు. -వి. రమణయ్య

కావలి టెలిఫోను వాడకం దారుల ఇక్కట్లు!

కావలిలో దాదాపు 40రోజుల క్రితం నూతన టెలిఫోన్ కనెక్షన్లు ఇచ్చారు. కాని నేటి వరకు టెలిఫోన్ వాడకం దారులకు డైరక్టరీలు ఇవ్వలేదు. వాడకం దార్లపేర్లు, ఫోను నెంబర్లు తెలుసుకోవడానికి ఎక్స్ఛేంజికి ఫోను చేయవలసి వస్తున్నది. మార్చిలో కొత్త డైరక్టరీ వస్తుంది అంటున్నారు. అంత వరకు పేర్లు, నెంబర్లు లేకుండానే టెలిఫోన్ వాడకం దారులు వుండాల్సిందేనా? కనీసం జిరాక్స్ చేసిన నెంబర్లలిస్ట్ అయినా ఇస్తే బాగుంటుంది. అదే విధంగా పాత, కొత్త టెలిఫోన్ వాడకం దారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎస్.టి.డి లాకింగ్, అన్‌లాకింగ్ పద్ధతులను వివరించాలి. లాంగ్ రేట్లు, అర్ధరాత్రి కాల్స్ చేయకపోతే, వాటిని ఎస్.టి.డి బిల్లు కడుతారా లేదా అంటి సందేహాలు ఎన్నోవున్నాయి. అవన్నీ అధికారులు పరిష్కరించాలి.

కావలి. -సుజాత నాగరాజారావు.

బంగారే మేలు!

(2 వ పేజీ తరువాయి)

[illegible] చేస్తున్నారు. భారీ [illegible] ఈ రేట్లు అవకాశాన్ని [illegible] యూటిఐ ఇపిఎస్ స్కీం క్రింద జారీ కాని పన్ను షేర్లను మార్కెట్‌లో అమ్మకానికి విడుదల చేస్తున్నది. దీనివల్ల అమ్మకాల ఒత్తిడి పెరిగి పోతున్నది. ఇది ఇట్లే కొనసాగితే షేర్ మార్కెట్ ఇంకా పడిపోయే అవకాశం వుంది. గత వారం రోజుల నుండి బిఎస్ఇ ఇండెక్స్ క్రమంగా క్షీణిస్తున్నది.

- డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్

జమీన్‌రైతు

సంవత్సరచందా రూ. 100/-

అర్ధసంవత్సర చందా రూ.50/-

విడిప్రతిరూ. 2/-

మనుమసిద్ధి నగర్ వెల్‌ఫేర్ సొసైటీ

వేదాయపాళెం, నెల్లూరు.

రిజిష్టరు నం. 207/87

RCE-2729/80 నెంబరులో 1980 వ సంవత్సరములో నెల్లూరు, వేదాయపాళెం 15/1, 15/2 సర్వే నెంబర్ల క్రింద సుమారు 9 ఎకరములు స్థలమును 80 మంది గెజిటెడ్, నాన్ గెజిటెడ్, నాల్గవ తరగతి ఉద్యోగులకు, పాలిటిక్స్, జర్నలిస్టులకు ఇచ్చి, [illegible] 1981 లో [illegible] ఒక సొసైటీగా ఏర్పడి మనుమసిద్ధి నగర్ వెల్‌ఫేర్ సొసైటీ పేరుతో రిజిష్టరు చేసుకొని యున్నారు. మునిసిపాలిటీ వారు Tentative Layout శాంక్షన్ చేసి Final Lay Out కోసం డైరక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ హైదరాబాదుకు ఆమోదం కోసం పంపియున్నారు. (G1 21972 / 80 - ROC 2582/88) సొసైటీలో సభ్యులు కాని వారికి సదరు 9 ఎకరముల [illegible] (80 ప్లాట్లు) [illegible] 80 ప్లాట్లు

పి. శేషగిరి రావు

[illegible]

సి.హెచ్. జయలక్ష్మి

[illegible]

నెల్లూరు సంగతులు

4 వ పేజీ గారు

[illegible] ప్రజాప్రతినిధులు శ్యామసుందర రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సమన్వయ సమితిలో సమరోత్సాహం ఏమైంది?

తెలుగుదేశం ప్రభుత్వం విధించిన సంపూర్ణ మద్య నిషేధం అమలు జరగాలంటే ప్రజలు ముందుకొచ్చి సహకరించాలని జడ్.పి. చైర్మన్ డాక్టర్ ఎం. నాగభూషణమ్మ కోరారు. 16 తేది జడ్పి మీటింగ్ హాలులో మద్య వ్యతిరేక సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటైన మద్య నిషేధ అమలు సదస్సులో మాట్లాడారు. ప్రభుత్వం కష్ట నష్టాలు భరించి, నిషేధం విధించినా ప్రజల సహకారం లేక కార్యక్రమం సంపూర్ణంగా జరగటం లేదని ఆవేదన వెలిబుచ్చారు. తెలుగు దేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలను నల్ల పిల్లి, తెల్ల పిల్లులతో సమితి కన్వీనర్ డాక్టర్ విజయ కుమార్ పోలుస్తూ, ఏ పిల్లి అయినా ఎలుకలను పడుతుందా; మద్య నిషేధం అమలుకు ఈ పార్టీలు పనిచేస్తున్నాయా లేదా అనేది సమితి పరిశీలిస్తుందన్నారు.

మద్యం దొంగ దారులుగా అమ్మేందుకు ఏర్పడుతున్న ముఠాలను తొలి దశలోనే నిర్మూలించాలన్నారు. జిల్లా కలెక్టర్ మద్య నిషేధం అమలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం మద్య నిషేధం పకడ్బందీగా అమలు జరిపే సందర్భంగా 23 తేది జిల్లాలో ఉత్సవాలు జరుపుతున్నారు. తరువాత జిల్లా వ్యాప్తంగా వారం రోజులు విరామ కార్యక్రమం జరుగు చేశారు. సదస్సుకు [illegible] మద్యం ఏర్పాటు చేసిన మహిళా సమితిలో కౌన్సిలర్లు [illegible] లక్ష్మీ కుమారి, [illegible] ఎ. రామమ్మ, బి. మాధవి తదితరులు వున్నారు. ఏది ఏమైనా మద్య పాన వ్యతిరేక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్న సమన్వయ సమితి నిషేధం అమలు పూర్వమంలో ఎందువల్లో వెనుక బడింది.

కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే!

కాంగ్రెస్ అస్తవ్యస్త పాలనకు విసిగి పోయిన ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్నారని, ఆ దిశలో బిజెపిని తీర్చి దిద్దాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం. వెంకయ్య నాయుడు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఇటీవల బిజెపి కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి పత్రికలవారితో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పట్ల ఆగ్రహంతో వున్నారు. అవినీతి, అధిక ధరలు, తప్పుడు ఆర్థిక విధానాలు, భద్రతా రాహిత్యం వారి కోపానికి కారణాలన్నారు. ప్రజలను ఆకర్షించే రాజకీయ విధానం కార్యకర్తలను లక్ష్యంగా వుంచే సిద్ధాంత ప్రాతి పదిక కాంగ్రెసుకు కొరవడి పార్టీ అంతర్గత కలహాలలో కొట్టు మిట్టాడు తున్నారు. అదే విధంగా నేషనల్ ఫ్రంట్ రాజకీయాల పట్ల ప్రజలు విసిగి పోయినట్లు చెప్పారాయన. ఈ తరుణంలో కేంద్రంలో ప్రత్యామ్నాయం కోసం దేశ ప్రజలు బిజెపి వైపు దృష్టి సారిస్తున్నారన్నారు. అందువల్ల కార్యకర్తలు మరింతగా ప్రజలకు చేరువై బలమైన శక్తిగా పార్టీని రూపొందిం చేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో టౌన్ పార్టీ అధ్యక్షగ ఆచార్య ఆదిత్య, మాజీ కౌన్సిలర్ కరణం భాస్కర్, అమంచర్ల శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుస్థితిలో బాలాజీనగర్ డ్రైనేజి!

మునిసిపాలిటీ నిర్లక్ష్యం మూలంగా బాలాజీ నగర్‌లో డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్నమై పోయింది. శానిటరీ సాఫైనా మురికి కాల్వల విషయం పట్టించుకోక పోవటం వల్ల నీరు రోడ్లపై ప్రవహిస్తున్నది. ముఖ్యంగా ఐదు, మూడు లైన్ల రోడ్లపై అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ప్రస్తుతం వుంది. మురుగు నీరు నిల్వ వుండే పరిసర ప్రాంతాలు పందులకు పుణ్య క్షేత్రాలుగా మారాయి! దోమల గురించి ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. రాత్రుళ్లు ప్రజలు కంటినిండా కునుకు తీయలేని పరిస్థితి. అప్పటికి ఈ దుస్థితి మునిసిపాలిటీ దృష్టికి టౌన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంచిల్ల పద్మ అనసూయమ్మ పలుసార్లు తీసుకొచ్చినప్పటికి ఫలితం లేదు. బాలాజీనగర్ వాసుల సంతకాలు స్వీకరించి 19 తేది చైర్మన్‌కు మరొక మహజరు సమర్పించనున్నట్లు, కొత్త చైర్మన్ కలుగ జేసుకొని పరిస్థితి చక్క దిద్దితే బాగుంటుందని పేర్కొన్నారు.

నిప్పో ఎన్నికల్లో విజేత టి.ఎన్.టి.యు.సి.

నిప్పో కార్మిక సంఘానికి జరిగిన ఎన్నికల్లో టి.ఎన్.టి.యు.సి. అనుబంధ సంస్థ నెల్లూరు జిల్లా నిప్పో వర్కర్స్ ఫెడరేషన్ విజయం సాధించింది. ఈ సంఘానికి 282 ఓట్లు రాగా ఐ.ఎన్.టి.యు.సి.కి చెందిన నిప్పో ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్‌కు 102 ఓట్లు, సి.ఐ.టి.యు.కు చెందిన నిప్పో మజ్దూర్ సంఘకు 22 ఓట్లు వచ్చాయి. నెల్లూరు నిప్పోలో ప్రారంభం నుండి ఐ.ఎన్.టి.యు.సి. ఆధిక్యం వుండేది కాని ఈసారి అది పట్టు కోల్పోయింది.

ఉత్తీర్ణత తగ్గలేదు

కస్తూరి దేవి బాలికల హై స్కూల్‌లో ఉత్తీర్ణత శాతం తగ్గి పోయిందన్న అపవాదు వుందని, దానిని ఈ సంవత్సరం ఉపాధ్యాయులు, విద్యార్థులు సవాల్‌గా తీసుకొని మంచి ఫలితాల కోసం కృషి చేసినట్లు విద్యాలయం కార్యదర్శి జి.వి. రెడ్డి చెప్పారు. విలేఖరులతో మాట్లాడుతూ 1997 నుండి వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు.

నెల్లూరులో క్రికెట్ టోర్నమెంట్

యువ క్రికెటర్లను ప్రోత్సహించి వారి శక్తి, సామర్థ్యాలకు వెలికి తీసేందుకు బివిఎస్ సంస్థ నడుం కట్టింది. అందులో భాగంగా ఏప్రెల్ 24 తేదీ నుండి మే 10 తేదీ వరకు వి.ఆర్. కాలేజి గ్రౌండ్స్‌లో క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తుంది. జిల్లా స్థాయిలో జరిగే ఈ టోర్నమెంటులో వయస్సుతో నిమిత్తం లేకుండా అన్ని జట్లు పాల్గొని వచ్చు. పోటి 20 ఓవర్లకు పరిమితం. పాల్గొనే జట్లు కిట్లతో సహా రావాలి. విజేతలకు మొదటి బహుమతిగా 1,116, ద్వితీయ బహుమతిగా 516 ఇస్తారు. పూర్తి వివరాలకు శ్రీ సాయి ఆటో వర్క్స్, స్టేట్ బ్యాంకు ఎదురుగా, వేదాయపాళెం, నెల్లూరు - 4. లో సంప్రదించ మంటున్నారు.

తెలుగు విద్యార్థి సమావేశం!

సర్వోదయ కళాశాల తెలుగు విద్యార్థి సంఘ సభ్యుల సమావేశం 16 తేదీ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు చేజర్ల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్వోదయ పాలక వర్గం మూడు వర్గాలుగా విడిపోయి కళాశాల వ్యవహారాలు అధ్వాన్నంగా తయారు చేయడాన్ని ఆక్షేపించింది.

Edited, Printed and Published by Nellore Dolendra Prasad at Zaminryot Press, Offset Printing at Nayagara Paper Products (I) Ltd